దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కామెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ


Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05

విజయవాడ VIJAYAWADA | సంపుటి : 24 Vol.No : 24 | సంచిక : 204 Issue No : 204 | ది. 19-10-2025 Date : 19-10-2025 | ఆదివారం Sunday | పేజీలు : 8 Pages : 8 | వెల : రూ.1/- Rs.1/-

## రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తాం

### -సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి



- గోబెల్స్ ను మించి వైసీపీ రాష్ట్రంలో మద్యంపై విష ప్రచారం
- ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వైసీపీ
- ఎన్నికల్లో ఓడినా సిగ్గులేకుండా మాట్లాడుతున్న వైసీపీ నేతలు
- ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం.. ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్, క్యూఆర్ కోడ్ తీసుకొచ్చాం

**విజయవాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** గోబెల్స్ సిగ్గుపడి అసహ్యించుకునే విధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఆందోళనకు గురి చేస్తుందని సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ దేశం యావత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో ఏమి జరుగుతుంది, అకస్మాత్తుగా సంవత్సర కాలంలోనే ఇన్ని పెట్టుబడులు వచ్చి అభివృద్ధి ఏ విధంగా జరుగుతుంది అని అభినందిస్తున్నారన్నారు. అంతేకాకుండా ప్రపంచంలో పేరెన్నికగన్న అనేక సంస్థలు రాష్ట్రానికి రావడం చెప్పుకోదగ్గ విషయమన్నారు. గత 5 సంవత్సరాల్లో ప్రజలకు వైసీపీ చేసింది ఏమీలేదని కాని వారిని బయభ్రాంతులకు గురిచేసి లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. ములకలచెరువు మండలంలో వైసీపీ ప్రోత్సాహంతోనే కొద్ది మంది వ్యక్తులు మద్యాన్ని కల్తీ చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. దాని వెనుక ఎవరున్నారు అనేది ప్రజలందరికీ తెలుసన్నారు. గత ప్రభుత్వంలో కల్తీ మద్యం తయారు చేసి ఆ విషయాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది ఎక్సైజ్ అధికారులే అని, దాడి చేసి, కల్తీ మద్యాన్ని, తయారు చేస్తున్నవారిని అరెస్టు కూడా చేశారన్నారు. కల్తీ మద్యం కేసులో అరెస్టైన వారు పార్టీలో సభ్యత్వం ఉందని తెలిసిన వెంటనే వారి సభ్యత్వాన్ని రద్దు చేస్తూ పార్టీ అధ్యక్షులు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ వ్యవహారం ఏదో తామే బయట పెట్టినట్లు ఏడాది కాలంగా కలుగుల్లో దాక్కున్న వైసీపీ నేతలు రెండు రోజుల నుండి బయటకొచ్చి నానా రాద్ధాంతం చేస్తున్నారన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎలాంటి మద్యం అమ్మారో, ఎంత మంది ప్రాణాలు తీశారో ప్రజలకు తెలుసన్నారు. కల్తీ మద్యాన్ని అమ్మిన వారిని అరెస్టు చేయనీయకుండా అడ్డుకున్నారన్నారు. వైసీపీ కి ఇప్పటికీ జ్ఞానోదయం కాలేదని అవుతుందన్నా గ్యారంటీ కూడా లేదన్నారు. రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తామని తెలిపారు. 1,70,000 మంది ప్రజలను చెక్ చేశామని అందులో ఒక్కరు కూడా కల్తీ మద్యం బారిన పడినట్లు లాబ్ పరీక్షల్లో తేలలేదన్నారు. గతంలో స్కూటర్లలో, స్కూటీల్లో మద్యం సరఫరా చేసిన విషయం వైసీపీ మర్చిపోకూడదన్నారు. దీనిభట్టి ప్రభుత్వం అందించే మద్యంలో ఏవిధమైన కల్తీ మద్యం లేదని తెలుస్తుందన్నారు. గత ప్రభుత్వం నడిపిన మద్యం షాపుల్లో ఎవరికీ తెలియని నాసిరకం బ్రాండ్లు అమ్మి ప్రజలను అనారోగ్యం పాలు చేసారన్నారు. మా ఆద్యర్యంలో ప్రభుత్వం వద్ద దేశంలో దొరికే పేరెన్నికగన్న బ్రాండ్లను అందుబాటులో ఉంచిందన్నారు. గత ఐదేళ్లు ఊరూ పేరు లేని మద్యం బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారన్నారు. గత ఐదేళ్లు కనీస పరీక్షలు కూడా చేయకుండా పచ్చి మద్యాన్ని ప్రజలకు అమ్మారని, ఆ ఫలితంగా రాష్ట్రంలో మద్యం ఆధారిత నేరాలు, మద్యం మత్తులో జరిగే ఆత్మహత్యలు పెరిగిపోగా, మేమే అధికారంలోకి రాగానే వాటిని అరికట్టామన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎలాంటి చర్యనూ ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే అనేక ఘటనల్లో నిరూపించారన్నారు. మద్యం కేసులోనూ ఆరోపణలు ఎదుర్కొన్నందుకే మా పార్టీ నుండి సస్పెండ్ చేశామన్నారు. అదే మీరు అలాంటి వారిని ప్రోత్సహించారన్నారు. నిష్పక్షికంగా విచారణ జరిపించాలని, మద్యం కల్తీలో ఎలాంటి వారు ఉన్నా చర్యలు తీసుకోమని ముఖ్యమంత్రి చంద్రబాబు బహిరంగంగా ప్రకటించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని పూర్తిగా నిషేధించామన్నారు. కల్తీ మద్యం అరికట్టాలని ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్, క్యూఆర్ కోడ్, హెూలో గ్రామ్ ను అందాబాటులోకి తీసుకొచ్చామన్నారు. అంతేకాకుండా మద్యం కొన్నవారు ఎవరైనా బాటిల్ పై ఉన్న క్యూఆర్ కోడ్ స్కానర్ ను స్కాన్ చేస్తే ఆ బాటిల్ మద్యం తయారీ పూర్తి వివరాలు తెలుసుకోవచ్చన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి మద్యం వ్యాపారం చేయటం లేదన్నారు. కల్తీ మద్యంతో కల్తీ ప్రచారం చేస్తున్న వైసీపీ. గతంలో ప్రభుత్వ అధికారులతో మద్యం అమ్మించరన్నారు. 10 శాతం మద్యం షాపులు బీసీలకు కేటాయించామన్నారు. ఎక్కడైనా కల్తీ మద్యం అమ్ముతున్నారని అనుమానం ఉంటే అక్కడ షాపుల్లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ పై స్కాన్ చేసి మద్యం తయారీ వివరాలు తెలుసుకోవచ్చన్నారు. మద్యంలో విషపూరిత పదార్థాలున్నాయని ఆరోపణలు సరికాదని, మద్యంలో ఎటువంటి విషపూరిత పదార్థాలు లేవని తెలిపారు. డిజిటల్ పేమెంట్స్ ద్వారా మద్యం అమ్మకాలను అందుబాటులోకి తెచ్చి పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో డిజిటల్ పేమెంట్స్ లో కాకుండా నగదు రూపంలోనే అమ్మకాలు చేసారన్నారు. రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలతో ఉన్న బోర్డర్స్ ను కట్టుదిట్టం చేసామన్నారు. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని ఎద్దేవ చేశారు. అధికారులను భయభ్రాంతుకలు గురిచేసే విధంగా వైసీపీ వ్యవహిరిస్తుందని దాన్ని మేము ఖండిస్తున్నామని, అధికారులు ధైర్యంగా ఉండాలని వారికి అండగా నిలుస్తామన్నారు. టెండర్ల ద్వారా ప్రభుత్వం మద్యం షాపులను కేటాయించిందన్నారు. మంత్రులతో మద్యం విధానం అమలుపై సబ్ కమిటీ వేశామని దీనిద్వారా ప్రజలతో చర్చించి ప్రజలకు ఉపయోగపడే విధంగా మెరుగ్గా మద్యం విధానం తీసుకొస్తామన్నారు. వైసీపీ పాంప్లేట్ పేపర్ లో రాసే రాతలు రాజకీయ లబ్ధి కోసమే కాని ప్రజలకు ఉపయోగపడేవి కాదన్నారు. గతంలో అత్యధిక ధరల్లో మద్యం అమ్మకాలు జరగ్గా నేడు తక్కువ ధరల్లో మద్యం ధరలున్నాయన్నారు. కృష్ణా జిల్లా అంటే గతంలో ఎంతోమంది గొట్టిపాటి బ్రహ్మయ్య, బసవపున్నయ్య, ఎన్టీఆర్, పుచ్చలపల్లి సుందరయ్య లాంటి వ్యక్తులను చూసిందన్నారు. వైసీపీ నాయకులను ప్రజలు అసహ్యించుకుంటున్నారని మంత్రి పార్థసారధి తెలియజేశారు.

## అమీన్ పీర్ దర్గా ఉర్సు మహెూత్సవాలకు సీఎం చంద్రబాబుకు అహ్వానం

### ముఖ్యమంత్రిని కలిసిన కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి



**అమరావతి,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహెూత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును కడప అమీన్ పీర్ దర్గా పిఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ అరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందించారు. జాతీయ స్థాయిలో పేరొందిన ఈ ఉర్సు మహెూత్సవాలు వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్నాయని... ఈ ఉర్సు మహెూత్సవాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉర్సు మహెూత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ఉర్సు మహెూత్సవాలకు సహకారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

## పీజీ వైద్య విద్యలో కొత్తగా 106 సీట్లు

- పాత ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 46, కొత్త వాటిల్లో 60 సీట్లు చొప్పున
- మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**అమరావతి,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ వైద్య విద్యలో సీట్లు భారీగా పెరిగాయి. గైనిక్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాల్టీ కోర్సుల్లో ప్రస్తుతం ఉన్న వాటి కంటే అదనంగా 106 సీట్ల (బ్రాడ్ స్పెషాల్టీ కోర్సులు) భర్తీకి జాతీయ వైద్య కమిషన్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో వెల్లడించారు. ఇందులో 5 వైద్య కళాశాలల్లో కొత్తగా వచ్చిన సీట్లు 60 వరకు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం పీజీ వైద్య విద్యలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 1,763 బ్రాడ్ స్పెషాల్టీ, 4 డిప్లొమా కోర్సు సీట్లు ఉన్నాయి.

**జనరల్ మెడిసిన్, గైనిక్ కోర్సుల్లో 20 వంతున...!** కిందటేడాది చివర్లో కూటమి ప్రభుత్వం పీజీ వైద్య విద్యలో అదనపు సీట్ల మంజూరుకు అనుమతి కోరుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసి) కి కళాశాలల వారీగా దరఖాస్తు చేసింది. ఈ మేరకు ఎన్ఎంసీ నుంచి తాజాగా వచ్చిన సమాచారంలో 11 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కలిపి 106 సీట్లు కొత్తగా వచ్చాయి. మొత్తమ్మీద జనరల్ మెడిసిన్ కోర్సులో 20, గైనిక్లో 20, పీడియాట్రిక్-26, ఎనస్థీషియా-12, రేడియాలజీలో 4, ఇతర విభాగాల్లో మరికొన్ని సీట్లు ఎన్ఎంసి మంజూరు చేసింది.

**కొత్త 5 కళా శాలలకు తొలిసారిగా..** కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలకు పీజీ సీట్లు తొలిసారిగా వచ్చాయి. మచిలీపట్నం కళాశాలలో 12, నంద్యాల-16, రాజమహేంద్రవరం-16, విజయనగరం-12, ఏలూరు వైద్య కళాశాలలో నాలుగు చొప్పున సీట్లు కొత్తగా ఎన్ఎంసి కేటాయించింది.

**పాత కళాశాలల్లో...** గుంటూరు మెడికల్ కళాశాలలో రేడియోలజీ 4, ఆంధ్ర మెడికల్ కళాశాలలో ఎమర్జెన్సీ మెడిసిన్ 4, పీడియాట్రిక్ లో 4 చొప్పున సీట్లు వచ్చాయి. అనంతపురం వైద్య కళాశాలకు - 15, కడప - 7, కర్నూల్ -4, శ్రీకాకుళం కళాశాలకు 8 చొప్పున సీట్లు అదనంగా వచ్చాయి. రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ కు కేంద్ర ప్రభుత్వంతో ఉన్న పరిచయాలు కూడా రాష్ట్రానికి అధిక సంఖ్యలో సీట్లు వచ్చేందుకు దోహదపడ్డాయి

**తిరుపతి స్విమ్స్ కు 13 సీట్లు..** తిరుపతి స్విమ్స్ మరో 13 పీజీ వైద్య విద్యలో సీట్లకు ఎన్ఎంసీ ఆమోదం తెలిపింది. ఎనస్థీషియా, ఈఎన్టీ, గైనిక్, ఆర్థో, ఆప్తమాలజీ, పీడియాట్రిక్స్ కోర్సుల్లో ఈ సీట్లు ఉన్నాయి.

## నకిలీ మద్యం నిరోధంలో ఏపీ ఎక్సైజ్ శాఖ దూకుడు

- ఏపీ సురక్ష యాప్‌కి విశేష స్పందన
- స్కాన్ చేసిన తరువాతే మద్యం విక్రయాలు జరపాలని ఆదేశాలు

**అమరావతి, అక్టోబరు 18 (వార్తాప్రభ) :** నకిలీ మద్యం నియంత్రణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ మద్య నిషేధ, ఎక్సైజ్ శాఖ చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయి. ఇటీవల ప్రారంభించిన "ఏపీ ఎక్సైజ్ సురక్ష" మొబైల్ యాప్ ప్రజల్లో విశేష ఆదరణ పొందింది. ఈ యాప్ ద్వారా వినియోగదారులు తమకు అందిన మద్యం బాటిల్‌పై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి దాని ప్రామాణికతను నిర్ధారించునే అవకాశం కలిగింది. మరోవైపు స్కాన్ చేసిన తరువాతే మద్యం విక్రయాలు జరపాలని ఎక్సైజ్ కమీషనర్ ఆదేశాలు జారీ చేశారు. అక్టోబర్ 13 నుండి 18 వరకు యాప్‌ను 79 వేల మందికి పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ కాలంలో మొత్తం 1,81,738 స్కాన్లు జరగగా, వాటిలో 1,74,687 లేబుల్స్ నిజమైనవిగా తేలాయి. మిగిలిన 3,152 స్కాన్ల పరంగా డ్యామేజ్ లేబుల్స్, తప్పు అక్షర-సంఖ్యా కోడ్లు వంటి కారణాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీటిని వియోగదారులకు విక్రయించకుండా వెనక్కి పంపించారు.

## లోకేష్ గ్రాఫ్.. అంచనాలకు అందట్లేదా..!



**విజయవాడ, అక్టోబరు 18 (వార్తాప్రభ) :** టీడీపీ యువ నాయకుడు, మంత్రినారా లోకేష్ గ్రాఫ్ అమాంతం పెరిగిందా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. మంగళగిరి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నారా లోకేష్.. ఈ నియోజకవర్గంలో మంచి మార్కులు వేయించుకున్నారు. కొత్తగా ఆసుపత్రి నిర్మిస్తున్నారు. నియోజక వర్గంలో ప్రజలకు చేరువగా ఉంటున్నారు. ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకుని నియోకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. నిరంతరం.. ఇక్కడ జరుగుతున్న కార్యక్రమాలు కూడా తెలుసుకుంటున్నారు. ప్రజలకు-తనకు మధ్య గ్యాప్‌లేకుండా, రాకుండా కూడా చూసుకుంటున్నారు. ఫలితంగా మంగళగిరిలో నారా లోకేష్ ప్రభావం.. ప్రాధాన్యం మరింత పెరిగింది. ఆయన గ్రాఫ్ కూడా మరింత పుంజుకుంది. మరోవైపు వైసీపీ నాయకుల ప్రభావం లేకపోవడం.. అసలు ఆ పార్టీ తరఫున జెండా మోసేవారు కూడా లేకపోవడంతో టీడీపీనే ఇప్పుడు కనిపిస్తోంది. ఇది కూడా నారా లోకేష్‌కు కలిసి వచ్చింది. ఇక, ఇప్పుడు విశాఖలోనూ నారా లోకేష్ పేరు మార్మోగుతోంది. తాజాగా తెచ్చిన గూగుల్ ఏఐ డేటా కేంద్రంతో ఆయన పేరు వినిపిస్తోంది. ఈ విషయంలో చంద్రబాబు కన్నా కూడా మంత్రి పేరు ఎక్కువగా వినిపిస్తుండడం గమనార్హం. అమెరికా చుట్టూ తిరిగి..గూగుల్ ప్రతినిధులను కలిసి.. వారిని ఒప్పించి ఈ ప్రాజెక్టు తీసుకువచ్చారన్న విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పడంలో టీడీపీ నాయకులు సక్సెస్ అయ్యారు. మంత్రి నారా లోకేష్. ప్రయత్నాన్ని వారు ప్రజలకు వివరించారు. ఇది పార్టీకి ఎంతో కలిసి వస్తోంది. దీంతో పాటు వ్యక్తిగతంగా నారా లోకేష్ ఈ వ్యవహారం మరింత మేలు చేస్తోందనడంలో సందేహం లేదు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. తాజాగా టీడీపీ ఏపీ చీఫ్ పల్లా శ్రీనివాసరావు నారా లోకేష్ గ్రాఫ్ మా జిల్లాలో పెరిగిందని వ్యాఖ్యానించారు. సాధారణంగా.. గూగుల్ డేటా కేంద్రం ఏర్పాటుతో చంద్రబాబు ఇమేజ్ పెరుగుతుందని అనుకున్నామని.. ఆయనతో పాటు మంత్రి నారా లోకేష్ చేసిన కృషిని కూడా వివరించ డంలో సక్సెస్ అయ్యామని.. దీంతో నారా లోకేష్ గ్రాఫ్ కూడా మరింత పెరిగిందని వ్యాఖ్యానిస్తున్నారు. అంటే%% మంత్రిగా నారా లోకేష్ తన గ్రాఫ్‌ను ఇంప్రూవ్ చేసుకోవడంలో ఏఐ పెట్టుబడి చాలా వరకు కలిసి వచ్చిందన్న మాట ఆయన చెప్పుకొచ్చారు.

## వైసీపీలో యువతకు ప్రాధాన్యత

### వైసీపీ అధినేత జగన్ సంచలన నిర్ణయం



**తాడేపల్లి,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ పార్టీ పునర్నిర్మాణ దశలోకి అడుగుపెట్టింది. 2024 ఎన్నికల్లో పార్టీ ఎదుర్కొన్న ప్రతికూల ఫలితాలపై లోతైన విశ్లేషణ చేసిన జగన్, స్థానిక నేతల ప్రదర్శన, కమ్యూనికేషన్ లోపాలు, ప్రజల మద్దతు తగ్గడం వంటి అంశాలను గుర్తించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని, నూతన వ్యూహాలతో పార్టీని పునర్నిర్మించడానికి కీలక మార్పులు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో పార్టీ లోతైన సమీక్షలో యువ, ప్రజలతో మమేకమైన నాయకులను ముందుకు తెచ్చే దిశగా ప్లాన్ రూపొందిస్తున్నారు. కడప జిల్లాలోని పులివెందుల నియోజకవర్గంలో ప్రస్తుతం ఎంపీ అవినాష్ రెడ్డి చుట్టూ నెలకొన్న వివాదాలు పార్టీ ఇమేజ్‌కి ప్రతికూలంగా మారినట్లు అంచనా వేసింది. దాంతో ఆయన స్థానంలో యువ నేత దుశ్యంత్ రెడ్డిను ముందుకు తెచ్చే అవకాశాన్ని వైఎస్ జగన్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. జమ్మలమడుగు ప్రాంతంలో దుశ్యంత్ రెడ్డి కి ఉన్న బలమైన ప్రజాధరణ, స్థానిక మద్దతు ఈ నిర్ణయానికి కీలకంగా మారినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా, అవినాష్ రెడ్డి పూర్తి స్థాయిలో బయటకు తీయకుండా, తగిన పరిపాలనా లేదా రాజకీయ బాధ్యతలను కేటాయించాలని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా యువతకు చేరువగా, ప్రజల మద్దతును పొందగల నాయకులను ముందుకు తెచ్చే ప్రయత్నం చేస్తోంది పార్టీ అధిష్టానం. వైఎస్ జగన్ యోచన ప్రకారం, దుశ్యంత్ రెడ్డి వంటి యువ నేతలను రాష్ట్రంలో ముందుకు తీసుకురావడం ద్వారా పార్టీ లో కొత్త ఊపు రావడంతోపాటు , ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద వైసీపీ పార్టీ రాష్ట్ర మొత్తం పునర్నిర్మాణానికి జగన్ మోహన్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. స్థానిక నాయకత్వంలో సమతుల్యతను కాపాడుతూ, యువ, ప్రజలతో మమేకమైన నేతలను ముందుకు తీసుకురావడం ద్వారా వైసీపీని మరింత ప్రజా అనుకూలంగా తీర్చిదిద్దాలనే ప్రణాళిక ముద్ర వేసినట్లు తెలుస్తోంది. పార్టీని నూతన శక్తితో పునర్నిర్మించాలనే ఆలోచనలో భాగంగానే జగన్ ఈ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## ఏపీలో భారీవర్షాలు



**అమరావతి, అక్టోబరు 18 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) ఒక ముఖ్యమైన హెచ్చరిక జారీ చేసింది. బుధవారం నుంచి రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం దీనికి కారణంగా పేర్కొంది. ఈ మేరకు ఏపీఎస్‌డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వివరాలను వెల్లడించారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇది మరింత బలపడి గురువారం నాటికి దక్షిణమధ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.

## కృత్రిమ మేధపై అవగాహనా కార్యక్రమం






**విజయవాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** న్యాయవాదులందరూ కృత్రిమ మేధపై అవగాహన పెంచుకోవాలని బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎకె బాషా పేర్కొన్నారు. ది ఎపి అడ్వకేట్స్ మ్యూచవల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ మరియు బిబిఎ సంయుక్తంగా నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఒకరోజు అవగాహన సదస్సు బెజవాడ బార్ అసోసియేషన్ ఆవరణలోని కెఎల్రావు భవన్లో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎకె బాషా, 2వ అదనపు జిల్లా జడ్జి ఎ.సత్యానంద్ అధ్యక్షత వహించగా, ఛైర్మన్ సంపర దుర్గా శ్రీనివాసరావు, కార్యదర్శి కె.వకుళాదేవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎకె బాషా మాట్లాడుతూ గతంలో జూనియర్ న్యాయవాదులు ప్రతి డ్రాఫ్టింగ్ కోసం సీనియర్ న్యాయవాదులపై ఆధారపడేవారు. ఇప్పుడు కృత్రిమ మేధ సాయంతో వారి డ్రాఫ్టింగ్ను వారే సొంతంగా చేసుకోగలుగుతున్నారన్నారు. అలాగే ఇంగ్లీష్ బాషను కూడా అభివృద్ధి చేసుకోవడానికి చాలా ఉపయోగపడుతుందని, ఎ.ఐ. ద్వారా మనం ఇంకా నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు. సత్యానంద్ మాట్లాడుతూ జడ్జిమెంటు 15 పేజీలు ఉంటే, మనం క్లుప్తంగా తెలుసుకునేందుకు కృత్రిమ మేధ ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. అందుచేత జడ్జిమెంటు చాలా సులభతరమైందన్నారు. ఎ.ఐ. ద్వారా సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన బాషాను అభినందించారు. ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస చక్రవర్తి కృత్రిమ మేధపై మెళుకువలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి 12వ అదనపు జిల్లాజడ్జి సునీల్ కుమార్ మరియు 200 మంది న్యాయవాదులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



బిసి బంద్ కార్యక్రమానికి మద్దతు పలికిన నాగారం మున్సిపాలిటీకి చెందిన అఖిలపక్ష పార్టీ నాయకులు, మరియు కార్యకర్తలు,కీసర, నాగారం, అక్టోబర్ 18(వార్తాప్రభ)

## బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం ఉద్యమానికి మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే కశిరెడ్డి సంఘీభావం.

- 42% బీసీ రిజర్వేషన్లకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి







**ఎల్బీనగర్/వార్తాప్రభ (అక్టోబర్ 18:)**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటూ కొనసాగుతున్న బంద్‌లో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం, కల్వకుర్తి బస్ డిపో, ఆమనగల్ బస్ డిపో ఎదుట బిసి సంఘాలు ధర్నా చేపట్టాయి. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు,కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42%బిసి రిజర్వేషన్లకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్‌కు పంపినప్పటికీ, ఆమోదం లభించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. బిసి హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమాన్ని కొనసాగించాలని, సమాజం అంతా ఏకమై పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి నేతలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ,భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్ వెంటనే విడుదల చేయాలి

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నరసింహులు యాదవ్**

**దుబ్బాక, అక్టోబర్ 18 (వార్తా ప్రభ)** బీసీ రిజర్వేషన్ కోసం జేఏసీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా తొగుట మండల వ్యాప్తంగా పాఠశాలలు వ్యాపార సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, దుకాణ సముదాయాలకు బంద్ నిర్వహించడం జరిగిందని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి నరసింహులు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ ఇచ్చేంతవరకు పోరాటాన్ని తమ పోరాటం ఆగదని తెలిపారు. రాబోయే రోజులలో అగ్రవర్ణాల కులాల వారికి రిజర్వేషన్ కావాలనే పోరాటం తీసుకొచ్చేవరకు బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. బిసి నాయకులను చులకన చేసి మాట్లాడితే రాబోయే రోజులలో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. బీసీలు ఎదుగుతుంటే అగ్రవర్ణాల కులాలు వారు జీర్ణించుకోలేక తమను ఇబ్బందులను గురి చేస్తున్నారని మండిపడ్డారు. 60 శాతం ఉన్న బీసీ జనాభా కు 42% స్వచ్ఛందంగా రిజర్వేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. %దీఎ% జేఏసీ బందుకు మాల మహానాడు తరపున మద్దతు తెలిపారు మాదాస్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వెంకటేశం, కన్వీనర్ సత్తయ్య, అక్కం స్వామి వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి కుమార్, ఉపాధ్యక్షుడు గోవర్ధన్, చిక్కుడు చంద్రం సుతారి రమేష్ చిప్ప నరసింహులు కంకణాల నరసింహులు గొడుగు అయిలయ్య కొంగరి నర్సింలు కలిముద్దీన్ ముడికే స్వామి లక్ష్మీనారాయణ సత్తయ్య బర్రెక్కల స్వామి శ్రీనివాసు, పంది రాజు, అనిల్, బెజ్జనబోయిన ప్రవీణ్, అక్కం స్వామి, సిరినేని గోవర్ధన్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో బంద్ కు మద్దతు

**ఆర్టీసి డిపో వద్ద ధర్నా-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, అక్టోబర్ 18: (వార్తా ప్రభ)** బీసీ సంఘాల జె ఏసీ ఇచ్చిన పిలుపు మేరకువేములవాడ ఆర్టీసీ డిపో వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్బంగా బైక్ పై వెళ్ళి బంద్ ను స్వయంగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ ప్రధాని మోడీ దగ్గర ఎందుకు మాట్లాడలేక పోతున్నారని ప్రశ్నించారు. బీసీ బిడ్డల నోటీకి వచ్చిన బుక్క తీసివేయవద్దని అన్నారు. డిల్లీలో జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల వారికి బిఆర్ఎస్ నేతలు ఎందుకు మద్దతు ఇవ్వలేక పోయారని అన్నారు. బీజేపీకి, బిఆర్ఎస్ వ్యక్తిరేకంగా మాట్లాడా లేకపోతున్నారని నిలదీశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కాంగ్రెస్ నాయకులు సాగరం వెంకటస్వామి, కూరగాయల కొమురయ్య, చిలక రమేష్, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, నాగుల విష్ణు, తోట రాజు, కొండ శేఖర్ ఖమ్మం గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల మద్దతు తో సంపూర్ణ బంద్

**జవహర్ నగర్, సెప్టెంబర్ 18:(వార్తా ప్రభ)** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీసీ జేఏసీ ఇచ్చినపిలుపుమేరకు బీసీ కుల సంఘాల, వివిధ రాజకీయ పార్టీల మరియు జవహర్ నగర్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం రోజున తెలంగాణ బంద్ జవహర్ నగర్ లో విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు వివిధ పార్టీల అధ్యక్షులు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో వెంటనే 42 రిజర్వేషన్లు కల్పించాలని అందుకు ఉద్యమించేందుకు ప్రతి ఒక్క బీసీ బిడ్డ కదిలే మన హక్కులను సాధించుకోవాలని, మరియు ఈ బందు శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ బందును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్ ,జవహర్ నగర్ పశ్చిమ కలికోట కమలాకర్ చారి, జవహర్ నగర్ మాజీ మేయర్ , మేకల కావ్య, మరియు శాంతి కోటేష్ గౌడ్ బిఎస్పీ జవహర్ నగర్ అధ్యక్షులు బిర్రు యాకస్వామి,బీఆర్ఎస్ నాయకుడు బండకింది ప్రసాద్ గౌడ్ ,విశ్వకర్మ జేఏసీ జవహర్ నగర్ అధ్యక్షులు మారోజు సోమచారి, గౌడ సంఘం అధ్యక్షులు కారంగుల రాజు, మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు భాస్కర్ ,రజక సంఘ అధ్యక్షులు శనిగరపు నరసింహ, కురుమ సంఘం నాయకులు సురేందర్, డిసిసి వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రంగుల శంకర్, క్రాంతి కళాబృందం వెంకటాచారి,పద్మశాలిసంఘనాయకులు,పాముబుచ్చాయ్య, ముదిరాజ్ సంఘంఅధ్యక్షులు ముదిరాజ్,నరసింహ, యాదవ సంఘం అధ్యక్షులు అశోక్ యాదవ్,ఎమ్మార్పీఎస్,కొయ్యడవెంకటేష్ ,జేఏసీగౌరవసలహా దారులు తాటికొండ శ్రీరాములు, చారి బాషపల్లి రమేష్ చారి, సుధాకర్





చారి ,రమేష్ బాబు, రమణాచారి,సదానంద చారి, విర భద్ర సంఘం అధ్యక్షులు సురేందర్ డిసిసి జిల్లాఅధికార ప్రతినిధి, గడ్డంశ్రీను, విశ్వకర్మ జేఏసీ ప్రధాన కార్యదర్శి కేకే చారి,మేడ్చల్ జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నరసింహ, తోటపల్లి శంకర్, శివబాబు, కుమ్మరి సంఘం అధ్యక్షులు నరసింహ విశ్వకర్మ జేఏసీ ఉపాధ్యక్షులు,రామ్ బ్రహ్మచారి వెంకటేష్ చారిపుల్లాచారి, నవీన్ చారి, రామాచారి బైరవచారి,తదితరులు పాల్గొన్నారు.


# అన్ని వర్గాల ప్రజల మద్దతు తో సంపూర్ణ బంద్







**జవహర్ నగర్, సెప్టెంబర్ 18:(వార్తా ప్రభ)**మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీసీ జేఏసీ ఇచ్చినపిలుపుమేరకు బీసీ కుల సంఘాల, వివిధ రాజకీయ పార్టీల మరియు జవహర్ నగర్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం రోజున తెలంగాణ బంద్ జవహర్ నగర్ లో విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు వివిధ పార్టీల అధ్యక్షులు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో వెంటనే 42 రిజర్వేషన్లు కల్పించాలని అందుకు ఉద్యమించేందుకు ప్రతి ఒక్క బీసీ బిడ్డ కదిలే మన హక్కులను సాధించుకోవాలని, మరియు ఈ బందు శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ బందును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్ ,జవహర్ నగర్ పశ్చిమ కలికోట కమలాకర్ చారి, జవహర్ నగర్ మాజీ మేయర్ , మేకల కావ్య, మరియు శాంతి కోటేష్ గౌడ్ బిఎస్పీ జవహర్ నగర్ అధ్యక్షులు బిర్రు యాకస్వామి,బీఆర్ఎస్ నాయకుడు బండకింది ప్రసాద్ గౌడ్ ,విశ్వకర్మ జేఏసీ జవహర్ నగర్ అధ్యక్షులు మారోజు సోమచారి, గౌడ సంఘం అధ్యక్షులు కారంగుల రాజు, మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు భాస్కర్ ,రజక సంఘ అధ్యక్షులు శనిగరపు నరసింహ, కురుమ సంఘం నాయకులు సురేందర్, డిసిసి వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రంగుల శంకర్, క్రాంతి కళాబృందం వెంకటాచారి,పద్మశాలిసంఘనాయకులు,పాముబుచ్చాయ్య, ముదిరాజ్ సంఘంఅధ్యక్షులు ముదిరాజ్,నరసింహ, యాదవ సంఘం అధ్యక్షులు అశోక్ యాదవ్,ఎమ్మార్పీఎస్,కొయ్యడవెంకటేష్ ,జేఏసీగౌరవసలహా దారులు తాటికొండ శ్రీరాములు, చారి బాషపల్లి రమేష్ చారి, సుధాకర్ చారి ,రమేష్ బాబు, రమణాచారి,సదానంద చారి, విర భద్ర సంఘం అధ్యక్షులు సురేందర్ డిసిసి జిల్లాఅధికార ప్రతినిధి, గడ్డంశ్రీను, విశ్వకర్మ జేఏసీ ప్రధాన కార్యదర్శి కేకే చారి,మేడ్చల్ జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నరసింహ, తోటపల్లి శంకర్, శివబాబు, కుమ్మరి సంఘం అధ్యక్షులు నరసింహ విశ్వకర్మ జేఏసీ ఉపాధ్యక్షులు,రామ్ బ్రహ్మచారి వెంకటేష్ చారిపుల్లాచారి, నవీన్ చారి, రామాచారి బైరవచారి,తదితరులు పాల్గొన్నారు.


# మా వాడాలో మా రాజ్యం ద్వారానే సబ్బండా కులాలకు రాజ్యాధికారం

## బీసీలరాష్ట్ర బంద్ కు సి పి యు ఎస్ ఐ పార్టీ సంపూర్ణ మద్దతు



**తొర్రూర్ అక్టోబర్18 (వార్తా ప్రభ)** నేటి బిసి 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ కులాలు చేపట్టిన రాష్ట్ర బంద్ (సిపియుఎస్ఐ) పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి సంపూర్ణ మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు దైద వెంకన్న మాట్లాడుతూ. 42 శాతం బీసీలకు అమలయ్యే వరకు బీసీలతో పాటు ఎస్సీ,ఎస్టీలు,మైనార్టీలు కూడా ఐక్యమై కుల జనాభా దామాషా ప్రకారంగా ఎవరి వాటా వాళ్లకు దక్కేంతవరకు మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కావాలి. 85% ఉన్నటువంటి ఎస్సీ,ఎస్టీ,బీసీ కులాలు మన ఓటు మనం వేసుకుంటే మనమే ముఖ్యమంత్రి అవుతాం. కానీ! 15% ఉన్నటువంటి అగ్రకుల మనువాద బ్రాహ్మణ వెలమ,రెడ్లు ఇవాళ మనపై పెత్తనం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రహించాలి. ఇవాళ అదే బీసీ లో ఉన్నటువంటి కులాలు మున్నూరు కాపు, గౌడ్స్, యాదవులు, చాకలి, పద్మశాలి,ముదిరాజులు ఈ ఆరు కులాలు తప్ప ఇంకా అధికారంలేని బీసీలు, బీసీ ఉప కులాలు చాలా ఉన్నాయి. అట్లా ఎస్సీ లో కూడా ఒక మూడు కులాలు మాల, మాదిగ, బైండ్ల ఈ కులాలు తప్ప మిగతా ఉన్నటువంటి 56 కులాలు ఇప్పటికీ అధికారంలో లేవు కనీస%శీ% ఒక వార్డ్ మెంబెర్ కూడా లేని కులాలు ఉన్నాయి. వారందరూ అధికారంలో ఉండాలి అంటే 500 జనాభా గల ప్రతి కులాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ప్రకటించాలి అప్పుడు మాత్రమే ప్రతి కులం రాజ్యాధికార%శీ%లో ఉంటాయి. అప్పుడు మాత్రమే ఫూలే,అంబేద్కర్, మరోజు వీరన్న కలలు గన్న రాజ్యం సిద్దిస్తుంది. అది అమలు కావాలంటే మా వాడలో మా రాజ్యం తప్ప మరో మార్గం లేదు. అందుకే 42 శాతం రిజర్వేషన్ తో పాటు సబ్బండా కులాలకు రాజ్యాధికారం దక్కాలంటే మా వాడలో మా రాజ్యం ద్వారానే సాధ్యమవుతుంది. కాబట్టి 500 జనాభా కలిగినటువంటి ప్రతి కులాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా చేయాలి. దాని కోసం ప్రతి కులం తమ సాంప్రదాయ ఆయుధాలతో మిలిటెంట్ పోరాటానికి సిద్ధమైనప్పుడే మనము రాజ్యాధికారంలో ఉంటాం లేకపోతే బానిసలుగా మిగిలిపోతాం మీరు బానిసలు అవుతారా?రాజులవుతారా? తేల్చుకోండి. ఇవాళ బీసీలకు 42 % రిజర్వేషన్ అమలైతే అగ్రకుల మనువాద పిటాలు కదులుతాయని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్ర ఇది. అందుకే మనము రాజ్యాధికారంలో లేము కాబట్టి ఇవాళ వాడు చెప్పిందల్లా చేస్తున్నాం అదే రాజ్యాధికారంలో మనం ఉంటే కుల జనాభా దామాషా ప్రకారంగా వాటా తీసుకోవచ్చు. అధికారంలో అగ్రకులాలను పెట్టి బిక్షమెత్తుకుంటున్నాం ఇప్పటికైనా ఆ బిక్షాటన మారి రాజ్యాధికారం కోసం పోరాడుదాం బీసీ సోదరులకు మా నుండి చిన్న విన్నపం మీరు నిజాయితీగా ఎస్సీ ఎస్టీ బీసీల కోసం పోరాడాలి. మీ పబ్బం గడపడం కోసం ఒకరు బీజేపీ జపం ఒకరు కాంగ్రెస్ జపం ఇంకోరు బీఆర్ఎస్ జపం ఇవి మాని ఒకే బీసీ సంఘాన్ని వేదికగా మార్చుకొని మీరు పోరాడితేనే 2030లో బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతాడు. అలా కాకుండా మీ వ్యక్తిగత పెత్తనం పెట్టుకొని భారతదేశంలో 300 కులాలు ఎట్లా ఉన్నాయో ఇవ్వాలా బీసీ సంఘాలు అన్ని ఉన్నాయి. అంటే మనలో మనమే మోసం చేసుకుంటున్నాం అందుకే దయచేసి బీసీ నాయకుల్లారా ఒకే బీసీ సంఘాలను ఏర్పార్చుకొని ఫూలే,అంబేద్కర్ కామ్రేడ్ మరోజు వీరన్న ఆలోచనలతో రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పోరాడండి. అప్పుడు రాజ్యాధికారం వస్తుంది. అదే 15% అగ్రకుల మనువాద కమ్మ,బ్రాహ్మణ, రెడ్లు మనల్ని బిక్షం ఎత్తుకునే పరిస్థితి వస్తుంది. ఈ నెల 18వ తారీఖున జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ కు సి పి యు ఎస్ ఐ పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి (డి బి ఎస్ వి) సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం.

# బిసి హక్కులను కాలరాస్తున్న బీజేపీ

**బిసిల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి**

**జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి**

**జగిత్యాల, అక్టోబర్ 18 (వార్తా ప్రభ)** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ బిసిల హక్కులు హరించేలా కుట్రలు చేస్తుందని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ఆరోపించారు. శనివారం జగిత్యాల లో విజయలక్ష్మి మాట్లాడుతూజస్టిస్ ఫర్ బిసి బంద్ కార్యక్రమంలో భాగంగా బిసి బంద్ కు రాష్టంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతూ తెలిపిందన్నారు. బిసిలకు రిజర్వేషన్ కల్పించాలనే ఉద్దేశ్యంతోనే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా బిసి ల హక్కులకై పోరాటం - హక్కుల సాధన కోసం డిక్లరేషన్ ప్రకటించిందన్నారు. బిసి సమాజంతో పాటు సబ్బండా వర్గాలన్నీ కాంగ్రెస్ పార్టీని ఆదరించి, అధికారం కట్టబెట్టాయని చెబుతూ...అధికారంలోకి రాగానే దేశంలో ఎక్కడ లేని విధంగా గతంలో మునుపెన్నాడు లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని రాష్ట్రం లో కులగనన చేపట్టారని తెలిపారు. 56 శాతం ఉన్న బిసి కులాలకు రిజర్వేషన్ కల్పించాలనే సదుద్దేశ్యంతో 42 శాతం రిజర్వేషన్ కల్పనకు నిర్ణయించి, దాని అమలుకు కృషి చేసిందన్నారు. దీనిలో భాగంగా గత బీఆర్ఎస్ హయాంలో ఉన్న 50% స్లాబ్ ను ఎత్తివేటస్తూ నిర్ణయం తీసుకుందని, 42% బిల్లు కోసం గవర్నర్ కు, రాష్ట్రపతి కకీ,ఉభయ సభల్లో తీర్మానం చేసి ఆమోదం కోసం పంపారాని విజయలక్ష్మి గుర్తు చేశారు. బిల్లు ఆలస్యం అవడంతో జీవో నెంబర్ 9 ద్వారా ఎన్నికల నిర్వహణ కు కూడా ప్రభుత్వం ప్రయత్నం చేసిందన్నారు. 42% రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర నాయకత్వం, ప్రభుత్వ పెద్దలు వెళ్లి ధర్నా చేసి బిసి రిజర్వేషన్ ల ఆకాంక్షను కేంద్రానికి చాటి చెప్పారన్నారు. మూడు పర్యాయలు ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ ఒక బిసి బిడ్డనని చెప్పుకుంటూ, బిసి ల ఆకాంక్షలపైనే నీళ్లు చల్లే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి ని స్వార్థ రాజకీయాలా కోసం పక్కన పెట్టారని ఆమే ఆరోపించారు. ప్రధాని మోదీ కి బిసి లపై ప్రేమ ఉంటే, బిసి సమాజం పట్ల గౌరవం ఉంటే తక్షణమే పార్లమెంట్ లో బిసి బిల్లు ప్రవేశపెట్టి 9వ షెడ్యూల్ లో చేర్చి, మోదీ తో పాటు బిజెపి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకోవాలని విజయలక్ష్మి డిమాండ్ చేశారు.

# హైదరాబాద్

## శిల్ప రామం లో అలరించిన వారాంతపు సాంస్కృత కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 18 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం వైష్ణవి నాట్య సెంటర్ గురువు వైష్ణవి సాయినాథ్ శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది .పుష్పాంజలి,అలరిపు,జతిస్వరం,భో శంభో,జతిస్వరం,దేవి స్తుతి,రామ చంద్ర కృతి, కళింగ నర్తన,శివ కౌత్వం,అమృతవర్షిణి ,తిల్లాన,మంగళం అంశాలను మీనాక్షి,కృతి,మాయ,మీరా, వకుళ,లాస్య,తపస్య,అనైక, సుధకిరణ్,సుజనా,గాయత్రీ,డాక్టర్ రాజశ్రీ, శ్లోక,ఆర్య రెడ్డి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## టిపిసిసి పిలుపు మేరకు బీసీ బందులో పాల్గొన్న నాగుల మల్లేష్



**కూకట్ పల్లి,అక్టోబర్ 18(వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన 42 శాతం బీసీ రిజర్వేషన్ పెంపు తెలంగాణ బంద్ లో పాల్గొన్న 121 డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగుల మల్లేష్. జగదీశ్వర్ గౌడ్ పిలుపు మేరకు శేర్లింగంపల్లి నియోజకవర్గం హుడా కేఫ్ గంగారం రాజీవ్ గాంధీ విగ్రహం నుండి చందానగర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు పెంచాలని ప్రభుత్వ ఉద్యోగాలు విద్యారంగాలలో బీసీలకు సముచిత భాగస్వామ్యం ఇవ్వాలని బీసీ42 శాతం రిజర్వేషన్ పెంపు వర్గీకరణ అమలు చేసి రాజకీయాల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్లతో తెలంగాణ బీసీ జేఏసీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యువజన నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## 'బీసీ రిజర్వేషన్ల సాధనకై జూబ్లీహిల్స్‌లో ధర్నా'

**- పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి.**



**ఎల్బీనగర్/వార్తప్రభ (అక్టోబర్ 18):**బీసీలకు 42% రిజర్వేషన్ల సాధనకై తలపెట్టిన బంద్‌లో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంగళరావు నగర్ డివిజన్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హైకోర్టు స్టే నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్‌పై స్టే హేతుబద్ధం కాదని పేర్కొంటూ ప్రభుత్వం చిత్తశుద్ధితో పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మధు, మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు, తోట అగయ్య, రంగేశ్వరి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## ఆకాశాన్ని చూస్తున్న బంగారం ధరలు.. నిత్యం పెరగడానికి అసలు కారణం?

భారతదేశంలో అత్యంత ఖరీదైనటువంటి ఆభరణాల్లో బంగారం కూడా ఒకటి.. అయితే ఈ బంగారంపై మోజు ఇప్పుడు వచ్చింది కాదు.. రాజులు పాలించిన కాలం నుంచే బంగారు ఆభరణాలకు ఎంతో విలువ ఉండేది. ముఖ్యంగా రాజులు బంగారు ఆభరణాలను, బంగారాన్ని వారి సంపదగా చూసుకునేవారు. ఆనాటి కాలం నుంచి ఈనాటి టెక్నాలజీ కాలంలో కూడా బంగారం వ్యాపారం విషయంలో ఏమాత్రం తగ్గడం లేదు. బంగారం ధర పెరుగుతూనే వస్తుంది తప్ప తగ్గిన దాఖలాలు అయితే కనిపించడం లేదు. అలాంటి బంగారం ప్రస్తుతం లక్షల రూపాయల్లో ధర పలుకుతోంది. అయినా దీన్ని కొనడంలో మాత్రం జనాలు అస్సలు తగ్గడం లేదు. ముఖ్యంగా బంగారం అంటే ఆడవారికి ప్రీతిపాత్రం..వారు ఒంటినిండా ఆభరణాలు వేసుకొని ఎంతో మురిసిపోతారు. పెళ్లి జరిగినా.. పుట్టినరోజు వేడుక జరిగినా.. అసలు ఏ ఫంక్షన్ జరిగినా ..ఆడవారికి ఒంటినిండా బంగారం ఉండాల్సిందే.. ఇక బంగారాన్ని ఈ రోజుల్లో మగవారు కూడా ధరిస్తున్నారు కానీ ఆడవాళ్లు వేసుకున్నంత బంగారం మగవారు ధరించలేరు.. అందుకే బంగారం రేటు దినదినం పెరుగుతూ వస్తోంది. అయితే బంగారం ధర ఇంత పెరగడానికి కొన్ని ప్రధాన కారణాలు ఉన్నాయి..1932 నుంచి మొదలు 2025 వరకు బంగారం ధర ఎప్పుడు తగ్గింది? ఎప్పుడు పెరిగింది? అనేది ఎప్పుడు చూద్దాం..1932 కాలంలో గ్రేట్ డిప్రెషన్ వల్ల అమెరికా స్టాక్ మార్కెట్ లో బ్యాంకులు అన్ని కుప్పకూలిపోయాయి. ప్రపంచమంతా దీని ప్రభావం పడింది. దీంతో బంగారం ధరలు పెరిగాయి. ఆ తర్వాత రెండో ప్రపంచ యుద్ధ సమయంలో చాలా దేశాల్లో కరెన్సీ విలువలు పతనమయ్యాయి. దీంతో చాలా కేంద్ర బ్యాంకులు బంగారం నిలువలను పోగేయడం ప్రారంభించింది.1971లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ బ్రేటన్ ఉడ్స్ సిస్టం రద్దు చేశారు. దీంతో డాలర్లను పసిడిలోకి మార్చబోతున్నారని ప్రచారం జరిగింది. ఆ సమయంలో బంగారం రేటు విపరీతంగా పెరిగింది.2008 నుంచి 2011 వరకు లేమ్యాన్ బ్రదర్స్ దివాలా తీయడంతో ప్రపంచ ఆర్థిక సంక్షోభం ఏర్పడింది. దీంతో సురక్షిత పెట్టుబడి సాధనంగా బంగారాన్ని ఎంచుకోవడంతో దాని ధర అమాంతం పెరిగింది. ఆ తర్వాత 2020లో కోవిడ్ ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. దీంతో చాలా దేశాలు ఆర్థికంగా కృంగిపోయాయి. ఆ సమయంలో కూడా బంగారం ధరలు పెరిగాయి.అయితే ప్రస్తుతం 2025.. ఇప్పుడు కూడా బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి.. దీనికి ప్రధాన కారణం రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వల్ల చాలా దేశాల కరెన్సీ విలువలు క్షీణించాయి. దీనికి తోడు అమెరికాకు అధ్యక్షుడిగా ట్రంప్ వచ్చిన తర్వాత సుంకాలు భారీగా పెంచారు. దీంతో ఆర్థిక భద్రత కోసం వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోలు చేస్తూ నిలువలు పెంచుకుంటున్నాయి. దీనివల్ల బంగారం ధర విపరీతంగా పెరుగుతోందని చెప్పవచ్చు. ప్రస్తుతం బంగారం రేట్లు 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1.20-1.30 లక్షల రూపాయలు ఉంది. రాబోవు రోజుల్లో 2 లక్షల రూపాయలకు చేరినా కానీ ఆశ్చర్యపోనక్కర్లేదని బంగారం వ్యాపార నిపుణులు అంటున్నారు.

## పి ఎస్ సర్ ఇంజనీరింగ్ కళాశాల్లో ముందస్తు దీపావళి వేడుకలు





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ వన్ టౌన్‌లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (ఆటోనమస్) కళాశాలలో పీజీ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో ప్రీ-దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు కళాశాల అధ్యక్షులు చలవాది మల్లికార్జునరావు, కార్యదర్శి డాక్టర్ సి.ఏ. చిత్త అమర్ సుధీర్ , ఖజాంచి కాజా రాఘవయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సరవణకుమార్ , యూజీ మరియు పీజీ విభాగాధిపతులు, అధ్యాపకులు, అబోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సంవత్సరపు వేడుకల థీమ్ ం "తమసోమా జ్యోతిర్గమయ (చీకటి నుండి వెలుగుకు)". కార్యక్రమంలో మొదటగా లక్ష్మీ పూజ ఘనంగా నిర్వహించగా, అనంతరం నరకాసుర వధ ఆచారప్రకారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్సంకల్పాల విజయాన్ని, చీకటిపై వెలుగుల జయాన్ని ప్రతిబింబించే ఈ ఆచారం అందరినీ ఆకట్టుకుంది. తరువాత విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు (నృత్యాలు, పాటలు, నాటికలు) సందడి నింపాయి. అనంతరం ప్రసాదం పంపిణీ చేయబడగా, చివరగా పర్యావరణహిత పటాకులు వెలిగించారు.ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ ం దీపావళి పండుగ కేవలం వెలుగుల పండుగ మాత్రమే కాక, మనసుల్లోని చీకటిని తొలగించి, సత్యం, ధర్మం, సత్సంకల్పాలను వెలిగించే ఆధ్యాత్మిక వేడుక అని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ కలిసి పాల్గొనడం ఈ వేడుకకు విశేష ఆకర్షణగా నిలిచింది.

## కల్గియుంటే మాత్రము




బాగుపడును బ్రతుకులు
ఆదరించు సుద్దులు
ఆసరాగా మిత్రులు
కల్గియుంటే మాత్రము
సుఖమయం జీవితము
బ్రతుకులోన బంధువులు
అనురాగపు సింధువులు
కల్గియుంటే మాత్రము
అంతా కోలాహలము
పొలంలోని పైరులు
చెరువులోని జలము
ఉపయుక్తం ఎంతో
పుడమిలోన తరువులు
శ్రేష్టమైన బుద్ధులు
ప్రేమలొలుకు మనసులు
కల్గియుంటే మాత్రము

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,సెల్:99664145

# కాలుష్య రహిత ఆంధ్ర ప్రదేశ్ మన లక్ష్యం

### విజయవాడ నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి.చంద్రశేఖర్





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాలుష్య రహిత ఆంధ్ర ప్రదేశ్ మన లక్ష్యమని, విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ (డాక్టర్) డి. చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఉదయం 45వ డివిజన్ లక్ష్మీ నగర్ లో ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్మరణ స్వచ్ఛంద కార్యక్రమం జనవరి నుండి నిర్విరామంగా నిర్వహిస్తున్నామని ప్రజలకు స్వచ్ఛతపై కాలుష్యరహిత సమాజానిపై అవగాహన కల్పిస్తున్నామని, ప్రతి నెల నిర్ణీత అంశాలతో ప్రజలకు చైతన్యం కల్పిస్తున్నామని, ఈనెల స్వచ్ఛ వాయువు, మన ఆయువు అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. నగర పరిధిలో గల మూడు జోనల్ కార్యాలయాల్లో కూడా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. అందులో భాగంగా విజయవాడ నగర పాలక సంస్థ ఎన్నో కాలుష్యరహిత కార్యక్రమాలు చేపడుతోందని, నగరంలో డివైడర్లు, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటడం, సోలార్ విద్యుత్ వినియోగించడం, జంక్షన్లో వద్ద ఫౌంటైన్లు, ఎండ్ టు ఎండ్ రోడ్లు వంటి పనులతో విజయవాడ నగరపాలకు సంస్థ ఎన్నో కాలుష్యరహిత చర్యలు తీసుకుంటుంది అని అన్నారు. ప్రజలు కూడా వాయు కాలుష్యం తగ్గించేందుకు ప్రజలందరూ పర్యావరణహితమైన రవాణాను ఎంచుకోవాలని, పర్యావరణంలో మనం ఎంత కాలుష్యం తగ్గిస్తామో మనం అంత ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. తదుపరి సైకిల్ ర్యాలీను జండా ఊపి ప్రారంభించి పర్యావరణహితమైన రవాణా అనే వాడాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రతిపాటి శ్రీధర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఆర్. ప్రభాకర్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ కే. చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఎనలిస్ట్ (ఆంధ్ర ప్రదేశ్ పొల్యూషన్ బోర్డ్) సారథి, వన్ నార్త్ వన్ లైఫ్ ఎన్.జీ.ఒ కమలాకర్, భాష్యం పబ్లిక్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రా ప్రతిజ్ఞ

- వారంలో ఒక రోజు సైకిల్ వాడుదాం అంటూ....సైకిళ్ళు పై చైర్మన్, సిబ్బంది ర్యాలీ




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం కింద కృష్ణా మిల్క్ యూనియన్ లో స్వచ్ఛ వాయు ప్రతిజ్ఞ, సైకిల్ ర్యాలీ, వ్యర్థాల తొలగింపు మరియు పరిశుభ్రత కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించబడే "స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం" లో భాగంగా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు విజయవాడ ఫ్యాక్టరీ ఆవరణలో "స్వచ్ఛ ఆంధ్రా - శుభ్రమైన వాయు ప్రతిజ్ఞ" ను మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు , పాలక వర్గ సభ్యులు, సమితి అధికారులు మరియు సిబ్బంది తో కలిసి చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ "శుభ్రమైన వాయువు మన ఆరోగ్యానికి, పర్యావరణానికి మరియు భవిష్యత్తు తరాలకు అత్యంత అవసరం. పర్యావరణహితమైన రవాణా మార్గాలను ప్రోత్సహించడం సమాజ హితం దిశగా తీసుకున్న ఒక మంచి అడుగు," అని అన్నారు. ఇందులో భాగంగా పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని విస్తృతంగా చాటడానికి కృష్ణా మిల్క్ యూనియన్, విజయవాడ ఫ్యాక్టరీ ఆవరణ నుంచి సీతమ్మ వారి పాదాలు వరకు చైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.అనంతరం సీతమ్మ వారి పాదాల పరిసర ప్రాంతాలలో చెత్త, వ్యర్థాల తొలగింపు, పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ శాసన సభ్యుల కార్యాలయ ముఖ్య ప్రధాన కార్యదర్శి పత్తిపాటి శ్రీధర్ , కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. చైర్మన్ ఆంజనేయులు ఈ సందర్భంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌కి అనుగుణంగా మనందరం కలిసికట్టుగా స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, శుద్ధమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వాములమవ్వాలి" అని పిలుపునిచ్చారు. కృష్ణా మిల్క్ యూనియన్ పరిధిలో అన్నీ పాల సేకరణ కేంద్రాలు, బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్లు మరియు పార్లర్ లలో కూడా ప్రతి నెల మూడవ శనివారం "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం" నిర్వహిస్తామని ఈ సందర్భముగా తెలిపారు. ఈ కార్యక్రమం లో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు, విజయవాడ పశ్చిమ శాసన సభ్యుల కార్యాలయ ముఖ్య ప్రధాన కార్యదర్శి పత్తిపాటి శ్రీధర్ , కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు బొట్టు రామచంద్ర రావు , శ్రీమతి నెక్కళపు వాణి శ్రీ , నెలకుదిటి నాగేశ్వర రావు , ఇంజం రామారావు , సమితి అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో.....

# విఎంసి గ్రౌండ్ లో వ్యర్ధాలు తొలగించి శ్రమదానంలో పాల్గొన్న కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు

### పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కృష్ణా మిల్క్ యూనియన్ సిబ్బంది, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు.





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహించబడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా సీతమ్మ వారి పాదాల వద్దనున్న విఎంసి గ్రౌండ్ లో విస్తృతంగా శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , కృష్ణా మిల్క్ యూనియన్ సిబ్బంది, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పిచ్చి మొక్కలు, చెత్త వ్యర్థాలను తొలగించడం, పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ చర్యలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన విధానం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు .మొక్కలు పెంచి వాటి సంరక్షణకు తోడ్పడాలని పచ్చదనాన్ని పెంపొందించాలని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పిలుపునిచ్చారు.

# అనారోగ్య బాధితులకు ఎల్.ఓ.సి లు అందజేత



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్డీఏ కార్యాలయంలో బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి ఉదయ భాస్కర్, 49 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు బడుగు వెంకన్న ,ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కలిసి ఈ ఎల్ ఓ సి లను అందించారు.53 వ డివిజన్ , చేపల మార్కెట్ ప్రాంతానికి చెందిన కోరగంజి భవేష్ సూర్య( 3)కు మంజూరైన రూ 25 లక్షల ఎల్ .ఓ. సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను భవేష్ కుటుంబ సభ్యులకు ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు. 53 వ డివిజన్, చేపల మార్కెట్ కు చెందిన కోరగంజి భవేష్ (3 ) తలసేమియా తో బాధపడుతూ చెన్నై లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు . చిన్నారి భవేష్ కు మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎల్. ఓ సీ .కొరకు ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. మంజూరైన రూ 25 లక్షల ఎల్. ఓ. సీ ను 53 వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి ఉదయ భాస్కర్, 49 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు బడుగు వెంకన్న,కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తో కలిసి అందజేశారు .అదేవిధంగా 35 వ డివిజన్ పూర్ణ నందం పేటకు చెందిన బీ చైతన్య శాంత కుమారి గర్భాశయ సమస్యతో బాధపడుతూ ఎల్ ఓసీ కొరకు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 1 లక్ష 47వేల ఎల్ ఓసీ ను అందజేశారు.త్వరితగతిన ఎల్ .ఓ. సీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా కు బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాయన హే రంభ కుమార్, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు ..

# శ్రీ త్రికోటేశ్వరలో ఘనంగా ముందస్తు దీపావళి సంబరాలు





**చేజర్ల అక్టోబర్ 18 (వార్తాప్రభ)** ఆదురుపల్లిలోని శ్రీత్రికోటేశ్వర విద్యాలయంలోముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో దీపాలతో రంగవల్లికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థినీ విద్యార్థులు టపాకాయలు పేల్చి దీపావళి సంబరాలను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.విద్యార్థినీ విద్యార్థులు స్వయంగా తయారు చేసిన మట్టి దీపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ చైతన్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు.

# పశ్చిమ ఎం ఎల్ ఎ సుజనా చౌదరి ఔదార్యం

### మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో 41 వ డివిజన్ లో అనారోగ్యంతో మృతి చెందిన శీలా పవన్ సాయి ( 30) కుటుంబానికి రూ 5000 వేలను ఆర్థిక సాయం అందించారు.భవానిపురం, చర్చ్ వీధికి చెందిన శీలా పవన్ సాయి ఆటో డ్రైవర్ గా పని చేస్తూ తన తల్లిని పోషించుకుంటున్నాడు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు.. గతంలోనే పవన్ సాయి తండ్రి మృతి చెందాడని ఇప్పుడు కొడుకు కూడా మృతి చెందాడని వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని 41 వ డివిజన్ కూటమి నేతలు ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే ఆర్థిక సాయం అందించాలని తమ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది శనివారం భవాని పురం, చర్చ్ వీధి లోని వారి నివాసానికి వెళ్లి మృతుని తల్లి సత్యవతి ను పరామర్శించి నగదును అందించి భరోసా కల్పించారు. ఎమ్మెల్యే సుజనాకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు .కార్యక్రమంలో 41వ డివిజన్ జనసేన అధ్యక్షులు కూరాకుల సురేష్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు జ్ఞాన బాలన్ ,41వ డివిజన్ మాజీ అధ్యక్షులు షేక్ సుభాని , యంగ్ ప్రొఫెషనల్ కాకర్ల ప్రేమ్ దీప్, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది చింతా సృజన్ (బాబీ) సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు .

# వైభవంగా ప్రారంభమైన శ్రీ గౌరి దేవి పూజ మహోత్సవాలు




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీదేవి కరుమారి శక్తి పీఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి స్వామి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం దీపావళి కి ముందు వచ్చే త్రయోదశి రోజు నుండీ మొదలైయ్యే శ్రీ గౌరీ దేవి వారోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమైయ్యాయి. శ్రీదేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠం నుండి వూరేగింపుగా ముత్తైదువులతో బయలు దేరిన అమ్మవారి బెజవాడ కనకదుర్గమ్మ వారి బ్రాహ్మణ వీధిలో ని పాత మెట్ల బజారు లో ఉన్న అమ్మవారి పీఠం వరకూ ఈ వూరేగింపు సాగింది. వరి చేను లో నుంచి వరి కంకులు తో ఉన్న వరి దుబ్బులతో అమ్మవారిని తీసుకొని వచ్చి పసుపు తో అలంకరించి ఏడు రోజులు పాటి పూజ చేస్తారు. మళ్లీ నాగులచవితి రోజు మేళా తాళం తో అమ్మవారిని ఊరేగింపుగా తీసుకొని వెళ్లి కృష్ణమ్మ నధి లో నిమజ్జనం చేస్తారు. ఈ పూజ ప్రత్యేకత పెళ్లి కాని వారికి కచ్చితం గా శీఘ్రముగా వివాహం జరుగుతుంది. ఎన్నో సంవత్సరాలుగా పిల్లలు లేని వారికి ఈ ఏడు రోజులు నిమయ నిష్టలు తో అమ్మవారికి పూజలు చేస్తే తప్పకుండా సంతానమును కలుగుతోందని భక్తుల నమ్మకం. అలాగే ఆర్థిక ఇబ్బందులు కూడా తొలుగు తాయని భక్తుల విశ్వాసం. ఐతే ఎంతో నియమ నిష్ఠ లతో ఈ పూజల్లో పాల్గొన్న వారికి ఆశించినంత ఫలితంగా దక్కుతుందనే నమ్మకం భక్తుల్లో నాటుకు పోయింది.

# అనురాగ్ ప్రత్యేక పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు







**కాప్రా, అక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాప్రా యెల్లారెడ్డి గూడ లో కల అనురాగ్ పాఠశాలలో నేడు దీపావళి సంబరాలను ఎంతో ఉత్సాహంగా మరియు ఆనందముగా జరుపుకున్నారు. ఈ సందర్భముగా పాఠశాల ఆవరణ అంతటా రంగు రంగుల రంగవల్లులతో మరియు పూలతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమాన్ని డా. రామ్, ఫౌండర్, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించి, విద్యార్థులకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రము 4.00 గంటలకు దీపావళి స్పెషల్ అయిన పేనీలను పిల్లలకు అందించారు. మరియు 6.00 గంటలకు దివ్యాంగులు తమ స్వహస్తాలతో రంగులు వేసి తయారు చేసిన దివ్వెలను పాఠశాల ప్రాంగణమంతా వెలిగించారు. తదుపరి డా. రామ్, శ్రీమతి బిందు మరియు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో దివ్యాంగులు కాకర వత్తులు, చిచ్చుర బుడ్డు వంటి తేలిక పాటి టపాసులను ఎంతో ఆనందోత్సాహాలతో కాల్చారు. శ్రీమతి బిందు, డైరెక్టర్, అందరికి స్పెషల్ గిఫ్ట్ లను పంచిపెట్టారు.

# స్వచ్ఛ్ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మొక్కల నాటిన ఎమ్మెల్యే



**కంకిపాడు, అక్టోబర్ 19 ( వార్తా ప్రభ ప్రతినిధి**పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని బోడె ప్రసాద్ స్వర్ణాంధ్ర కార్యక్రమంలో అన్నారు. కంకిపాడు మండలం, కంకిపాడు మార్కెట్ యార్డులో చైర్మన్ అన్నే ధనయ్య ఆధ్వర్యంలో ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పాల్గొని కూటమి నాయకులు, కార్యకర్తలతో ఉత్సాహంగా చీపురుతో పరిసరాలను పరిశుభ్రం చేసి, మొక్కలు నాటారు, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రంలో భాగస్వాములుగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. బోడె ప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కళ్యాణి, సర్పంచ్ భగీరమణ , ఉపసర్పంచ్ రాచూరి చిరంజీవి , ఎస్సీ ఎస్టీ మెనిటరింగ్ సభ్యులు కొండా నాగేశ్వరరావు , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోగినేని రమణ ,కూటమి ప్రతినిధులు చిట్టూరి నాగేశ్వరరావు, పులి శ్రీనివాసరావు, వెంకట్ , శివ పార్వతి , ముప్పా రాజా, పులి కామేశ్వరరావు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ మహిళా కబడ్డీ ఛాంపియన్స్ మైలవరం గవర్నమెంట్ డిగ్రీ కళాశాల



**మైలవరం :అక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గత రెండు రోజులుగా విజయవాడ లోని నలంద డిగ్రీ కళాశాలలో జరుగుతున్న కృష్ణ యూనివర్సిటీ అంతర్ కళాశాలల మహిళా కబడ్డీ పోటీలలో మైలవరం డా.లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడాకారిణు లు తమ ప్రతిభను ప్రదర్శించి ఈ ఏడాదికి యూనివర్సిటీ మహిళా కబడ్డీ ట్రోఫీని సాధించా రని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నే స్వామి తెలియజేశారు. అంతేకాక కళాశాల క్రీడాకారులు ఆడిన అన్ని మ్యాచ్ లలో విజయం సాధించారని తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇళ్ళ రవి మాట్లాడుతూ హనిమిరెడ్డి ప్రభుత్వ కళాశాల మొదటగా విజయ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, నున్న వారిపై 59-26 స్కోర్ తో తదుపరి ఏ జీ అండ్ ఎస్ జి ఎస్ సిద్ధార్థ కళాశాల, ఉయ్యూరు వారిపై 51-38 పాయింట్ల తేడాతో అలాగే పి బి సిద్ధార్థ కళాశాల, విజయవాడ వారిపై 52-26 స్కోర్లతో గెలిచి ఫైనల్ కి ప్రవేశించారని వెల్లడించారు. ఫైనల్ మ్యాచ్ లో ఆతిధ్య జట్టు నలంద డిగ్రీ కళాశాల విజయవాడ వారిపై 65-51 స్కోర్ తేడాతో విజయం సాధించి తమ కళాశాల కీర్తి ప్రతిష్ఠను పెంచారని కొనియాడారు.గత రెండు సంవత్సరా లుగా యూనివర్సిటీ మహిళా కబడ్డీ ఛాంపియన్ ట్రోఫీ ని మా కళాశాల గెలుచుకోవడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు.అలాగే కళాశాలలో క్రీడాకారులు తమ విద్యా విధానంలో కూడా ఎంతో అభివృద్ధిని సాధిస్తున్నారని తమ సంతోషాన్ని తెలియజేశారు.ఈ గెలుపుకు కీలక పాత్ర వహించిన కెప్టెన్ డిల్లేశ్వరి, వైస్ కెప్టెన్ అశ్విని లను వారి పోరాట స్ఫూర్తిని కొనియాడుతూ కళాశాల విద్యార్థినులను పేరు పేరునా అభినందించారు.కళాశాల సిపిడిసి మెంబర్స్, ప్రిన్సిపాల్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు క్రీడాకారిణు లకు తమ తమ అభినందనలు తెలియజేశారు.

# మైలవరం పట్టణంలో దీపావళి సందడి

## బాణసంచా దుకాణాలకు బారులు తీరిన జనం



**మైలవరం అక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మైలవరం పట్టణంలో దీపావళి సందడి మొదలైంది. టపాసులు కొనుగోలు చేసేందుకు చిన్నారుల తల్లిదండ్రులు,యువకులు బాణసంచా దుకాణాలకు బారులు తీరారు. వినియోగదారులను ఆకట్టుకునేలా వ్యాపారులు వివిధ రకాల పటాకులను అందుబాటులోకి తీసుకొచ్చారు.ఐతే ధరలు మాత్రం సామాన్యుడి కి అందుబాటులో లేవని కొనుగోలుదారులు చెబుతున్నారు.స్థానిక ఎస్ ఎస్ కె స్కూల్ ఎదురుగా ఖాళీ స్థలంలో 8 బాణసంచా దుకాణా లు ఏర్పాటు చేశారు.పిల్లలతో కలిసి స్టాల్స్?కు వచ్చిన వినియోగదారులు పెద్దమొత్తంలో కొనుగోలు చేస్తున్నారు.బాణాసంచా ధరలు ఎక్కువగా ఉండటంతో వ్యాపారులు రాయితీ ఇస్తున్నారు.పిల్లల కోరిక మేరకు కొనాల్సి వస్తుందని తల్లిదండ్రులు చెబుతున్నారు. ధరలు కాస్త ఎక్కువైనప్పటికీ పండగ రీత్యా తప్పడం లేదని వారు చెబుతున్నారు.మరోవైపు టపాసుల దుకాణాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు అగ్నిమాపక శాఖ అధికారులు ముందస్తు భద్రతా చర్యలు తీసుకున్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో వాహన రంగానికి ఉత్తేజం

## - డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం



**విజయవాడ, అక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రయాణికుల రవాణా వాహనాలు, వస్తువుల రవాణా వాహనాలకు 28 శాతం ఉన్న జీఎస్టీ 18 శాతానికి తగ్గిందని.. దీంతో తక్కువ ధరలకే వాహనాలు లభిస్తున్నాయని, గతంతో పోల్చితే సొమ్ము ఆదా అవుతోందని డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం అన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన బైక్స్ స్టాల్‌ను డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్లపై 12 శాతం జీఎస్టీ ఉండగా అది నేడు 5 శాతానికి తగ్గిందన్నారు. రవాణా వాహనాల విడిభాగాలు, ఉపకరణాలు (టైర్లు, విడిభాగాలు, ఉపకరణాలు)పై 28 శాతం ఉన్న జీఎస్టీ 18 శాతానికి తగ్గిందన్నారు. జీఎస్టీ సంస్కరణల ఫలాలపై అవగాహన కల్పించేదుందుకు ర్యాలీలు, షాపింగ్ ఉత్సవాలు వంటివి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆర్‌టీవోలు ఆర్.ప్రవీణ్, కె.వెంకటేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అలీ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి. ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ పై అవగాహన ర్యాలీ

**జీఎస్టీ తగ్గింపుపై రామచంద్రపురంలో విస్తృత ప్రచారం**

**ర్యాలీలో పాల్గొన్న కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, అధికారులు**






**రామచంద్రపురం,అక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీఎస్టీ సంస్కరణలపై ప్రజల్లో, వ్యాపారుల్లో అవగాహన కల్పించేందుకు విద్యుత్ శాఖ, మున్సిపల్ అధికారులు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం రామచంద్రపురంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక రాజగోపాల్ సెంటర్ నుంచి ప్రారంభమై మార్కెట్ సెంటర్ వరకు సాగింది. ఈ ర్యాలీలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ కమిషనర్ రాజు, విద్యుత్ శాఖ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే రత్నాలు రావు, డిఈ శ్రీకాంత్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఇంజనీర్ మేడిశెట్టి వెంకటరమణ పలువురు సిబ్బంది పాల్గొన్నారు. ఈ ర్యాలీని ఉద్దేశించి వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి ప్రజలకు చేకూరే ప్రయోజనాలు పై వ్యాపారులకు ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. సూపర్ జీఎస్టి - సూపర్ సేవింగ్స్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కోసం ఇంటింటా ప్రచార అవగాహన, ర్యాలీలు, అవగాహన సదస్సులు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయన్నారు. జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలు, వ్యాపారులు వద్దకు వెళ్లి సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కరపత్రాలు అందచేసి, జీఎస్టీ నూతన సంస్కరణల ద్వారా చేకూరె ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. జిఎస్టి స్లాబులు తగ్గింపుతో నిత్యవసరాల వస్తువుల ధరలతో పాటు, సామాన్య ప్రజలకు సైతం ప్రయోజనం చేకూరేలా జీఎస్టీ రేట్లు తగ్గించారన్నారు. జిఎస్టి సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యయమని మంత్రి పేర్కొన్నారు. సీఎం నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ పై అవగాహన కల్పించే కార్యక్రమాల్లో కూటమి పార్టీ నాయకులు చురుకుగా పాల్గొవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, స్టేట్ జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ పి సత్యనారాయణ, డిఈ శ్రీకాంత్, మున్సిపల్, విద్యుత్ శాఖ సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ లేనిదే సృష్టి లేదు..

**● బాలిక విద్యకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం ● మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి ● విద్యతోనే విజ్ఞానం.. మహిళలతోనే మంచి సమాజం ● అంతర్జాతీయ బాలికా దినోత్సవం ముగింపు సభలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్**





**రామచంద్రపురం, అక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నేటి ఆధునిక ప్రపంచంలో స్త్రీ అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని, అలాగే బాలికా విద్యకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురంలో డాక్టర్ చెలికాని రామారావు స్మారక భవనంలో ఐసిడిఎస్ సిడిపిఓ వివి వరహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ బాలిక దినోత్సవం ముగింపు, 8 వ రాష్ట్రీయ పోషణ మాసం ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలిత అంతర్జాతీయ బాలిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ..స్త్రీ లేనిదే సృష్టి లేదని, కుటుంబాన్ని చక్కదిద్దడంలో మహిళలు పోషించే పాత్ర వర్ణించలేనిదన్నారు. భూదేవి అంత ఓర్పు, సహనం కలిగిన స్త్రీ మూర్తిలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తుండడం శుభపరిణామం అన్నారు. దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము, అంతరిక్ష యానం చేసిన సునీత విలియమ్స్ లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తల్లి/ తండ్రి లేని 125 మంది విద్యార్థులను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా దత్తత తీసుకొని వారికి ఉద్యోగం వచ్చేవరకు చదివిస్తున్నామన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సహకారంతో అనారోగ్యంతో బాధపడే వారికి కార్పొరేట్ ఆసుపత్రిలో సైతం వైద్యం అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఆరోగ్యపు అలవాట్లు, జీవనశైలి అలవరచుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం పొందవచ్చునన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ రాజు లు మాట్లాడుతూ బాలికలు పోషకాహారం తీసుకుని శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని అన్నారు. విద్యను మించిన ఆయుధం మరొకటి లేదని, ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధనకు కృషి చేయాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంతరాయ్ మాట్లాడుతూ మహిళలు నింగి నుంచి నేల వరకు దేశాన్ని పాలించే స్థాయికి ఎదగడం ఆనందకరమన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేయించారు.

**సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం** సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలైన 10 మంది మహిళలను ఆ ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా ఘనంగా శ్రీమంతం చేశారు. చీరలు, గాజులు,పళ్ళు అందించి నిండు మనసుతో దీవించారు. అనంతరం బాల్య వివాహాలు నిషేధం తదితర అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన వారికి ముఖ్యఅతిథి వాసంశెట్టి సత్యం, చైర్ పర్సన్ శ్రీదేవి, కమిషనర్ రాజు, సిడిపిఓ వరాహ లక్ష్మి తదితరుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవెల్లి శివ, మేడిశెట్టి సూర్యనారాయణ, చందమామ వాసు,కంచుమర్తి బాబురావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశాజ్యోతి మాధవీ లత కు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ జీవిత సాఫల్య పురస్కారం




**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 18(వార్తాప్రభ)**అమ్మంటే అందరికీ ఇష్టం సమాజానికి అమ్మలా సేవలు అందించే వారంటే అందరికీ మహా ఇష్టం. అటువంటిదే గుడివాడ కేంద్రంగా ఉన్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గా బిల్డర్ మాటూరి రంగనాథ్, డాక్టర్ శ్రీవల్లి తమ వంతు సమాజానికి గణనీయంగా వినూత్న రీతిలో సేవలు అందించడం అభినందనీయం. గత 18 సంవత్సరాలుగా ఆస్కార్ లాంటి అవార్డులు గుడివాడ లో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్నారు.. దానిలో బాగంగా 2025 విశిష్ట సేవా పురస్కారాలను శనివారం గుడివాడ లోని నూతనంగా నిర్మిస్తున్న చిన్మయ అపార్ట్మెంట్ లో గుడివాడ ఖ్యాతిని నిలబెట్టేలా విద్యా,వైద్యం, ఉపాధి ఇతర సేవారంగాలలో తమ అమూల్యమైన సేవలందించిన మహోన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులకు అమ్మ అందించిన పురస్కారాలు కన్నుల పండుగ గా జరిగాయి.అటువంటి అవార్డ్ ల్లో ఒకటైన సేవారంగంలో విశేష సేవలందించిన హనుమాన్ జంక్షన్ లోనిఆశాజ్యోతి దివ్యాంగుల హోమ్ కార్యదర్శి మరీదు మాధవీలత కు అందించారు. మాధవీలత దివ్యాంగులకు అందించిన సేవలు అందిస్తున్న సేవలు అమూల్యమైనవనిఆశాజ్యోతి హోమ్ కు వెళితే హృదయం ద్రవిస్తుందని మదర్ థెరిస్సా గుర్తొస్తుందని అమ్మా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాటూరి రంగనాథ్ అన్నారు. సంఘ సేవకులు, పారిశ్రామిక వేత్త ,ఆంధ్ర ప్రదేశ్ బి జె పి శాఖ ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాధవీ లత తో పాటు మరో 17 మంది సేవా తత్పరులకు ఘన సన్మానం చేసి జీవిత సాఫల్య పురస్కారం అందజేశారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, చిన్మయ అపార్ట్మెంట్స్ అధినేత మాటూరి రంగనాథ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేకమైన కేక్ ను కట్ చేశారు.వంగా శ్రీనివాస్ ( వంశీ ), మల్లవల్లి శివ వెంకట సత్యనారాయణ బాబు ( కపర్ధి ) ఈ కార్యక్రమాకి వాఖ్యతలుగా వ్యవహరించి సభికులను రంజింప చేశారు.

# లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ లో.....

**12వ ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ యు-14 బాలురు, బాలికలు ఫెన్సింగ్ ఛాంపియన్షిప్ అక్టోబర్ 2025**



**కాకినాడ అక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ జిల్లా ఉండూరులో గల లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ లో అక్టోబర్ 18,19 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఫెన్సింగ్ పోటీలు శనివారం లాంఛనంగా ప్రారంభించారు. 12వ ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ యు-14 బాలురు ,బాలికలు ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ కి లక్ష్యా ఇంటర్నేషనల్ స్కూల్ వేదికగా మారింది. పాఠశాల ఆవరణలో ఫెన్సింగ్ పోటీలను అతిథుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ప్రతిష్టాత్మక 12వ ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ యు-14 బాలురు,బాలికలు ఫెన్సింగ్ చాంపియన్ షిప్ కి ముఖ్య అతిథిగా కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ,గౌరవ అతిథులుగా పెద్దాపురం, కాకినాడ సిటీ, రూరల్ నియోజకవర్గాల ఎమ్మెల్యే లునిమ్మకాయల చినరాజప్ప , వనమాడివెంకటేశ్వరరావు,ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు, అతిథులుగా తుమ్మల రామస్వామి డిసిసిబి చైర్మన్, జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ , ఆంధ్రప్రదేశ్ ఫెన్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ జివిఎస్ వి కృష్ణ మోహన్,మాజీ ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.నాగేశ్వరరావు, ఆదిత్య విద్యా సంస్థల అధినేత నల్లమిల్లి శేషారెడ్డి , ఆదిత్య విద్యా సంస్థల సెక్రటరీ దీపక్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి పాల్గొన్నారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలనతో ఈ పోటీలను ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ ఈ క్రీడ ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగవుతుంది, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, క్రమశిక్షణ జీవితంలో భాగమవుతుంది. యువత ఈ ఆటను నేర్చుకోవడం ద్వారా తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవచ్చని తెలియజేసారు.పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, తెలుగు రాష్ట్రాలలో ఫెన్సింగ్ క్రీడకు ప్రోత్సాహం అందిస్తూ వివిధ ఫెడరేషన్లు, క్రీడా సంస్థలు శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నాయి. ఆసక్తిగల వారు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని తెలియచేశారు.కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు, మాట్లాడుతూ ఫెన్సింగ్ అనేది కత్తి యుద్ధం ఆధారంగా రూపొందించబడిన క్రీడ అని,ఒలంపిక్ క్రీడ అని తెలిపారు.కాకినాడ సిటి ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఫెన్సింగ్ క్రీడకు గుర్తింపు పెరుగుతున్నది.శారీరక దారుఢ్యం,మానసిక దృఢత్వం, వేగం, వ్యూహాత్మక ఆలోచనల సమ్మిళితంగా ఉన్న ఈ క్రీడ యువతకు అన్ని కోణాల్లో అభివృద్ధిని అందించే సాధనంగా మారిందని తెలిపారు.లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ డా. సుగుణారెడ్డి (ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా) మాట్లాడుతూ లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్లో ఇంతమంది ముఖ్య అతిథుల సమక్షంలో 12వ ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ యు-14 బాలురు,బాలికలు ఫెన్సింగ్ చాంపియన్ షిప్ నిర్వహించడం ఆనందంగా ఉందని, యు 14 స్టేట్ ఫెన్సింగ్ కాంపిటీషన్ పోటీలకు ఆంధ్ర ప్రదేశ్ లోని 13 జిల్లాల నుండి సుమారు 200 మంది విద్యార్థిని, విద్యార్థులు వచ్చారని, న్యాయనిర్ణేతల సమక్షంలో అండర్ 14 కేటగిరీలో ఈ పోటీలు వ్యక్తిగత,జట్టు విభాగాలలో ఫాయిల్, సబెర్, ఎపీ కేటగిరీలో నిర్వహించామని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ వందన బొహ్రా మాట్లాడుతూ వివిధ ప్రాంతాలనుండి వచ్చిన విద్యార్థులు, న్యాయ నిర్ణేతలు, కోచ్ లు ఈ కార్యక్రమములో పాల్గొన్నారని తెలియజేశారు. యు-14 స్టేట్ ఫెన్సింగ్ కాంపిటీషన్ పోటీలు లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ నందు నిర్వహించడం హర్షనీయమని తెలియజేశారు.

# ఆత్మనిర్భర్ భారత్ తో ప్రపంచం చూపు మనవైపు



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రధాని నరేంద్ర మోడీ ఆత్మనిర్భర్ భారత్ ఆవశ్యకతను దేశ ప్రజలకు తెలియజేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ అన్నారు. ఇబ్రహీంపట్నం పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆత్మనిర్భర్ భారత్ డ్వాక్రా మహిళల మేళా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మ నిర్భర్ భారత్ తో ప్రపంచం మనవైపు చూస్తుందన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి ఇతోధిక సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. రాష్ట్రం ఆర్థికంగా పునర్జీవం కల్పించడం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. దేశం ఏ విధంగా పునర్నిర్మాణం చేసుకుంటుందో రాష్ట్రం కూడా పునర్నిర్మాణం చేసుకునేలా ప్రజలు మన సంస్కృతులు, వ్యవసాయం, చేతి వృత్తులను కాపాడుకోవాలన్న భావనలో ఉన్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో నా ప్రాంత గొప్పతనాన్ని చాటి చెప్పాలన్న ఆలోచన రావడం కోసం ఆత్మనిర్భర్ భారత్ పునాదులు వేస్తుందని తెలిపారు. కొండపల్లి బొమ్మల ప్రాచీనత, ప్రాచుర్యంపై ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడటం గర్వకారణమన్నారు. దేశం మొత్తం ఒక యూనిట్ గా ఏక్ భారత్ - శ్రేష్ట భారత్ లక్ష్యానికి చేరుకునేందుకు ప్రజల్లో ఈ భావన రేకెత్తించేందుకు ఆత్మనిర్భర్ భారత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ఒక పౌరుడిగా సగర్వంగా చెప్పగలిగే అవకాశం లభించిందన్నారు. కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాలకోటేశ్వరరావు, బీజేపీ పట్టణ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి, ఆత్మనిర్భర్ భారత్ కన్వీనర్ వల్లెం కృష్ణ కుమారి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బీసీ బంద్

**వేములవాడ, అక్టోబర్ 18: (వార్తా ప్రభ ప్రతినిధి):** వేములవాడ పట్టణంలో శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బీసీ బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా బస్సు డిపో వద్ద ధర్నా చేపట్టి సంపూర్ణమద్దతు తెలియజేశారు.వారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్ట రూపకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# యువతకు శిక్షణ ద్వారా మెరుగైన అవకాశాల కల్పనకు కృషి..

**-శిక్షణా కేంద్రం జిల్లా డైరెక్టర్ స్వర్ణ శ్రీ వెల్లడి**






**పెడన,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** యువతకు శిక్షణా కార్యక్రమాల ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాల కోసం కృషి చేస్తున్నట్లు పట్టాభి గ్రామీణ బ్యాంక్ శిక్షణ కేంద్రం జిల్లా డైరెక్టర్ బి స్వర్ణ శ్రీ తెలిపారు. పట్టణ విజయానంద డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన ఎచీవర్స్ డే- 2025 కు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆమె మాట్లాడారు. పురుషులకు మహిళలకు తమ వద్ద వేరువేరుగా శిక్షణ లు ఉన్నాయని పేర్కొన్నారు. 15 రోజుల నుంచి 45 రోజులు వరకు పలు అంశాల్లో పూర్తి స్థాయి తరగతి గది ప్రయోగ శిక్షణ అందించి ధ్రువీకరణ పత్రం కూడా అందజేస్తామని తెలిపారు. విద్యార్థులకు టాలీ తదితర కంప్యూటర్ కోర్సుల్లో కూడా శిక్షణ ఉంటుందని తెలిపారు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఉపయోగించుకుని ఎంతో మంది యువత తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకున్నారని తెలిపారు. మచిలీపట్నానికి చెందిన ప్రముఖ న్యాయవాది లంకెశెట్టి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థి దశలో సమయపాలన సరైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం ముఖ్యమన్నారు. యువత విద్యార్థులు అవసరమైన మేరకు మాత్రమే సెల్ ఫోన్లు ఉపయోగిం చ కుని జ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. తల్లితండ్రులు గురువులు పట్ల గౌరవభావంతో మెలగాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ టి మధుసూదన్ రావు సమావేశానికి అధ్యక్షత వహించగా కళాశాల సెక్రటరీ జ్యోతిరాజ్ డైరెక్టర్ సుధీర్ విద్యాధర తదితరులు మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యత్వం ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డిగ్రీ మొదటి ద్వితీయ తృతీయ సంవత్సరాల్లో అకాడమిక్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు..

# రెడ్ క్రాస్ ఎన్టీఆర్ జిల్లా అధ్వర్యంలో సిపిఆర్ అవగాహనా వారోత్సవం




**విజయవాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** కార్డియో పల్మనరీ రీసస్సిటేషన్ (సిపిఆర్) ప్రాముఖ్యతను తెలియచేసి, అకస్మాత్తుగా గుండె ఆగినప్పుడు ప్రాణాలను కాపాడే నైపుణ్యాన్ని ప్రజల్లో పెంపొందించడానికి ఆరోగ్య , కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా ఈ నెల 13 నుండి 17వరకు సిపిఆర్ అవగాహనా వారోత్సవం కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఎన్టీఆర్ జిల్లా ఛైర్మన్ డా?జి. సమరం స్వయంగా సిపిఆర్ అవగాహనా శిక్షణని ఇవ్వడంతో పాటు ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ తరపున సిపిఆర్ శిక్షణ పొందిన సిబ్బందితో ఈ వారం రోజుల్లో సమాజంలోని పలు రంగాలకి చెందిన 1377మందికి క్షుణ్ణంగా అవగాహన కలిగేటట్లు చేస్తూ తర్ఫీదు ఇచ్చారు. తర్ఫీదు పొందినవారిలో కాలేజీ విద్యార్థులు, బ్యాంక్ ఎంప్లాయీస్, ఐయంఎ పారామెడికల్ స్టాఫ్, వివిధ స్వచ్ఛంద సంస్థల సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్స్, ప్రభుత్వ అధికారులు, బస్ డ్రైవర్లు, కండక్టర్లు, గృహిణులు, సాధారణ ప్రజలు ఉన్నారు. అకస్మాత్తుగా గుండె ఆగినప్పుడు ప్రాణాన్ని రక్షించే ఇటువంటి ప్రక్రియను సిపిఆర్ అవగాహనా వారోత్సవంలో అందరికీ క్షుణ్ణంగా అర్థమయ్యేటట్లు చేసి, తర్ఫీదు ఇచ్చినందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా సభ్యులను, స్వయంగా శిక్షణ ఇచ్చినటువంటి జిల్లా ఛైర్మన్ డాక్టర్ సమరాన్ని శిక్షణ పొందిన పలువురు కొనియాడారు.

# చర్మ వ్యాధులను నిర్లక్ష్యం చేయరాదు - డాక్టర్ కే.కీర్తి




**విజయవాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** "చర్మం మన శరీరానికి రక్షణ గోడలాంటిది. కాలుష్యం, వాతావరణ మార్పులు, ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా అనేక రకాల చర్మ సమస్యలు ఏర్పడుతున్నాయి. వీటి గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం" అని ప్రముఖ చర్మ వ్యాధుల నిపుణులు డా?కె. కీర్తి పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హెరీమ్లో డా॥ఎ సమరం అధ్యక్షతన శనివారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆమె "సాధారణ చర్మ వ్యాధులు" అంశంపై ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా యువతలో హార్మోన్ల మార్పులు వల్ల, అనేక జంక్ ఫుడ్స్ ఎక్కువగా తినడం వల్ల మొటిమల సమస్య ఏర్పడుతుందన్నారు. అదే విధంగా శరీరానికి ఎక్కువ చెమట పట్టేవాళ్ళల్లోనూ, శారీరక శుభ్రత అంతగా పాటించనివాళ్ళల్లోనూ తామర వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లు ఎక్కువగా వస్తాయన్నారు. అదే విధంగా గజ్జి కూడా ఎక్కువ కలుగుతుందన్నారు. స్నానం చేసేటప్పుడు శరీరం మొత్తం, అలాగే గజ్జల్లో, చంకల్లో, ఇతర చర్మం ముడతల్లో శరీరాన్ని గట్టిగా రుద్ది శుభ్రం చేసుకోకపోవడం వల్ల గజ్జి, తామర ఏర్పడతాయన్నారు. ముఖ్యంగా స్త్రీలల్లో చుండ్రు సమస్య కానవస్తుందన్నారు. సాధారణ చర్మ వ్యాధులు ఎందరిలోనో కనబడతాయన్నారు. ఆటో ఇమ్యూన్ డిజార్డరు అయిన సొరియాసిస్ కూడా సాధారణంగా కనబడే చర్మ వ్యాధి అన్నారు. సొరియాసిస్ ఉన్నవాళ్ళు మాయిశ్చరైజర్ జీవితకాలం వాడటం అవసరం అన్నారు. స్త్రీలల్లో, పురుషుల్లో తల వెంట్రుకలు రాలిపోవడం ఎక్కువగా కనబడుతోందన్నారు. రోజుకి వంద వెంట్రుకలు రాలిపోవడం సర్వ సాధారణ విషయం అన్నారు. కానీ చాలామందిలో ఇంతకంటే రెండు రెట్లు, మూడు రెట్లు వెంట్రుకలు రాలిపోవడం ఉంటోందని, దీనికి ఆహారంలో తగిన విటమిన్లు, ఖనిజ లవణాలు తీసుకోకపోవడమే కారణమన్నారు. కొందరిలో జన్యుపరంగా దోషం ఉండి పెద్దవయస్సు రాకుండానే బట్టతల ఏర్పడటం ఉంటోందన్నారు. అదే విధంగా చిన్నవయస్సులోనే వెంట్రుకలు తెల్లబడటం కూడా ఉంటోందన్నారు. సాధారణ చర్మవ్యాధుల నివారణ విషయంలో శుభ్రత, పౌష్టికాహారం, తొలి దశలోనే డాక్టరు సలహా పొందడం చాలా అవసరం అన్నారు. చర్మ ఆరోగ్యం మొత్తం శరీర ఆరోగ్యానికి ప్రతిబింబం అన్నారు. ప్రతి ఒక్కరూ చర్మం సంరక్షణ గురించి శ్రద్ధ వహించాలన్నారు. సదస్సులో పలువురు అడిగిన ప్రశ్నలకు ఆమె సందేహ నివృత్తి చేసారు.

# తెలంగాణ బంద్ కు బీసీ నేత మద్దతు



**తోట్లవల్లూరు,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** తెలంగాణలో బీసీ రిజర్వేషన్ కోసం బీసీ సోదరులు చేస్తున్న బందు కార్యక్రమానికి మద్దతు ఇస్తున్నట్లు బీసీ జన గణన సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు లుక్కా వెంకట శ్రీనివాసరావు తెలియజేశారు. తెలంగాణ బందుకు మద్దతునిస్తూ మండలంలోని రొయ్యూరులో గల సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం వద్ద శనివారం ఆయన కొద్దిసేపు నిరసన కార్యక్రమం నిర్వహించారు. లచ్చన్న విగ్రహం దగ్గర శ్రీనివాస రావు కొద్దిసేపు మౌనం పాటించి నిరసన తెలియజేశారు. అదే విధంగా రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెడికల్ కాలేజీల్ని ప్రైవేట్ పరం చేయవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మెడికల్ కళాశాల లు ప్రైవేట్ పరమైతే బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు వైద్య విద్య కు దూరం కావాల్సి వస్తుందని, ప్రభుత్వం పునరాలోచన చేసి వైద్య కళాశాలను ప్రైవేటుపరం చేయొద్దని ఆయన కోరారు.

# తోట్లవల్లూరులో కుండపోత వర్షం



**తోట్లవల్లూరు,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** తోట్లవల్లూరులో వర్షం కుండ పోతగా కురిసింది. మండల కేంద్రమైన తోట్లవల్లూరుతో పాటు పలు గ్రామాలలో వర్షం భారీగా కురిసింది. శనివారం మధ్యాహ్నం వరకు బాగానే ఉన్న వాతావరణం సాయంత్రానికి ఒక్క సారిగా మారిపోయి ంది. సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో ఆకాశం మేఘావృ తమై వర్షం కుండపోతగా కురిసింది. కుండపోత వర్షంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. దీపావళి సమీపిస్తున్న వేళ వర్షం రాకతో టపాసుల విక్రయదారులు ఆందోళన చెందుతున్నారు. లివర్షం కారణం గా టపాసులు విక్రయాలు దెబ్బతింటాయని ఆవేదన చెందుతున్నారు.

# సేవ అనేది తాత్కాలికం.. దాని ద్వారా వచ్చే పుణ్యం శాశ్వతం..

**-గుడివాడ మానవతాశాఖ అధ్యక్షులు దండమూడి సీతారామ స్వామి**



**గుడివాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** సేవ అనేది తాత్కాలికం.. దాని ద్వారా వచ్చే పుణ్యం శాశ్వతం అని గుడివాడ మానవతాశాఖ అధ్యక్షులు దండమూడి సీతారామ స్వామి పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం మమతా వృద్ధాశ్రమం నందు మానవతా సభ్యులు గూడపాటి వెంకటేశ్వ రరావు (మాజీ సర్పంచ్, తుమ్మలపల్లి, మాజీ ఎల్.ఎమ్.బి బాంక్ ప్రెసిడె ంట్) సతీమణి వెంకట సీతమ్మ 15వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుడివాడ మానవతా శాఖ అధ్యక్షులు దండమూడి సీతారామ స్వామి మాట్లాడుతూ పెద్దల జ్ఞాపకార్థం అభాగ్యులకు అన్నదానం అభినందనీయం.. అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో గూడపాటి వెంకటేశ్వరరావు కుమారుడు కోటేశ్వరరావు, ఉమ్మడి కృష్ణాజిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ పొట్లూరి వీరశేషగిరిరావు, చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, కార్యదర్శి నంద మూరి పద్మజ, కోశాధికారి బచ్చు రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు ఘంటసాల రామకృష్ణ, డైరెక్టర్ గుత్తా నళిని మానవతా సభ్యులు గుత్తా రాంప్రసాద్, కోన రామారావు, బ్రహ్మయ్య, ఆలీ, శైలజ, నాగేశ్వరశర్మ ఇతర మానవతా సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వెంకటేశ్వరుని భక్తులకు అన్నసమారాధన...



**గుడ్లవల్లేరు,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** డోకిపర్రు భూ సమేత శ్రీ వెంక టేశ్వర స్వామివారి ఆలయంలో భక్తుల తాకిడి అధికమైంది. శనివారం దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారా ధనను నిర్వహించారు. మెయిల్ మేనేజింగ్ డైరెక్టర్ పురిటిపాటి వెంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలాది మంది భక్తులు అన్నప్రసాదాల్ని స్వీకరించారన్నారు. స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి వేలాది మంది భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి తీర్థప్రసాదాల్ని భక్తులు స్వీకరించారు. స్వామివారి పూజా కార్యక్రమాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలి

**-పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి. సుబ్రహ్మణ్యం**

- అవగాహనతోనే అడ్డుకట్ట..! మానవ అక్రమ రవాణా చట్టవిరుద్ధం..
- గుడివాడ మండల న్యాయసేవాధికార కమిటీ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు..




**గుడివాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** శనివారం ది ఛైర్మన్ మరియు పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయసేవాధికార కమిటీ శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారి ఆధ్వర్యంలో అంకిత మహిళ మండలి వారి సహకారంతో కళాక్షేత్ర మండపం పాటిమీద నందు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో పోక్సో చట్టం (లైంగిక నేరాల నుండి పిల్లలను రక్షించే భారతీయ చట్టం) గురించి మాట్లాడుతూ ఈ చట్టం గురించి ప్రతి ఒక్కరికి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అలాగే తల్లిదండ్రులు పిల్లల యొక్క ప్రతి చర్యను గుర్తించాలని ముఖ్యంగా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ యాక్ట్ క్రింద కేసులు నమోదైన యెడల శిక్షలు అత్యంత కఠినంగా ఉంటాయని పిల్లల ఉజ్వల భవిష్యత్తు నాశమౌతు ందని అన్నారు. అలాగే మహిళ అక్రమ రవాణా, ప్రతి స్త్రీకి తాను స్వేచ్ఛగా నివసించే హక్కు ఉందని వారి పట్ల ఎవరూ అమానుషంగా ప్రవర్తించరాదని, వారిని లైంగిక వేధింపులకు గురిచేయరాదని హెచ్చరించారు. ముఖ్యంగా హెచ్ ఐ వి బాధితుల పట్ల దయా దాక్షిణ్యాలు కలిగి ఉండాలని.. వారిని మానసికంగా కుంగదీయరా దని సూచించారు. ఈ కార్యక్రమంలో అంకిత సిబివో ప్రెసిడెంట్ జి. బేబిసరోజిని, స్వాతి మహిళ సంఘం పి.ఓ. నవీన్, అంకిత ప్రాజెక్టు మేనేజరు టి అరుణ్ కుమార్, అంకిత సంస్థ సభ్యులు టి లక్ష్మి, జి. నాగమణి మరియు ఇతర సభ్యులు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# 15 మంది బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..

**-ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోదరుడు రామకృష్ణ**

- రికార్డు స్థాయిలో గుడివాడ నియోజకవర్గంలో రూ.2.90 కోట్లు చెక్కులు అందజేత..





**గుడివాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** పేదల పక్షపాతి సీఎం చంద్రబాబు అని, పేద వర్గాల ఉన్నతికి ఎన్టీఆర్ స్ఫూర్తిని సీఎం చంద్రబాబు కొనసాగిస్తున్నారని కూటమి నాయకులు అన్నారు. ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో నియోజకవర్గ పరిధిలోని 15మంది బాధిత కుటుంబాలకు సుమారు రూ. 12 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూటమి నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమ వుతూ కష్టకాలంలో అండగా ఆదుకున్నారంటూ సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే రాములకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేదవర్గాల సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అనారోగ్య సమస్యలతో కష్టకాలంలో ఉన్న పేదవర్గాలకు భరోసాగా ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలిచిందన్నారు. గుడివాడ నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో సుమారు మూడు కోట్లు 90 లక్షల చెక్కులు ఇప్పటివరకు అందించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన ప్రజల కష్టాలను, ప్రణాళిక బద్ధంగా పరిష్కరించేందుకు చంద్రబాబు తీసుకుంటున్న అనేక చర్యలు విజయవంతమై పేద వర్గాల ఉన్నతికి చేయూతనిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జనసేన పార్టీ బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, వెనిగండ్ల రామకృష్ణ (నాని), చేకూరు జగన్మోహన్రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, పట్టణ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షులు వాసే మురళి, ఇబ్రహీం, కడియాల గణేష్, నిమ్మగడ్డ సత్యసాయి, ఏసు పాదం, పాండు, రామదేని వేణు, సింగరాల రాధాకృష్ణ, వడ్డాది నాగరాజు, పొట్లూరి కృష్ణారావు, యార్లగడ్డ సుధారాణి, బ్రహ్మయ్య, నిరంజన్, అంజిరెడ్డి, పులపా మహేష్, డోకిపర్రు శివప్రసాద్, జానీ, రఫీ, మున్వర్, జెబీన్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దల జ్ఞాపకార్థం అభాగ్యులకు అన్నదానం అభినందనీయం

**-కాపవరపు అరుణ కుమారి ఐదవ వర్ధంతికి అన్నదాన కార్యక్రమం..**



**గుడివాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** దివంగతులైన వారి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు చేసే సేవా కార్యక్రమాలు వారి జ్ఞాపకాలను గుర్తుకు తెస్తాయని వెంకటేశ్వర స్వామి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ లింగం శివరామ ప్రసాద్ (చిట్టీ బాబు) భీమేశ్వరాలయం ఉత్సవ కమిటీ చైర్మన్ పట్టపు వెంకట సత్యనారాయణ (చిన్నా ) అని పేర్కొన్నారు. గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెదఎరుకపాడు శివారు రామచంద్ర పురం గ్రామ వాస్తవ్యులు కాపవరపు రాధాకృష్ణ సతీమణి అరుణకుమారి ఐదవ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రణవాశ్రమం పర్యవేక్షణలోని త్రివే క్రమ భాల క్షేత్రాలయ వసతి గృహంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన చిన్న, చిట్టిబాబు లు మాట్లాడుతూ అరుణకుమారి జ్ఞాపకార్థం అన్నదానం ఏర్పాటు చేసిన కుమారుడు కోడలు కాపవరపు ప్రసాద్ జ్యోతిర్మయిలు అభినందనీయులన్నారు అరుణ కుమారి చిత్రపటానికి చెల్లెలు మరిది డి. సీతామహాలక్ష్మి డిఆర్బి ప్రసాద్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డివి సత్యనారాయణ, కార్యదర్శి లక్ష్మీ నారాయణరెడ్డి, కోశాధికారి చలువాది వెంకట మోహన్ రావు, టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లంకపల్లి లాజర్, శ్రీనిధి కంప్యూటర్ ప్రోపరేటర్ పల్లపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ డివిజన్‌స్థాయి చెస్ పోటీలకు మాంటిస్సోరీ విద్యార్థుల ఎంపిక




**గుడివాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** శుక్రవారం గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణం నందు నిర్వహించిన కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ చెస్ టోర్నమెంట్ మరియు ఎంపికలు.. గుడివాడ డివిజన్‌లో అండర్ 17 చెస్ విభాగంలో మాంటిస్సోరీ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థిని జి. బేబీశరణ్య 9వ తరగతి మరియు బాలుర విభాగంలో సిహెచ్ జయప్రకాష్ 10వ తరగతి అలాగే యస్ కె సమీర్ 10వ తరగతి విద్యార్థులు డివిజన్‌స్థాయి పోటీలకు ఎంపికైనారు. వీరితో పాటు అండర్ 14 చెస్ విభాగంలో యమ్ ఇందు వర్షిత 9వ తరగతి విద్యార్థిని ఎంపిక అయినది. ఈ సందర్భంగా పాఠశాల యందు నిర్వహించిన కార్యక్రమంలో మాంటిస్సోరి మహిళా సంఘం కార్యవర్గ సభ్యులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయిని గుళ్ళపల్లి పద్మావతి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు గోవాడ శ్రీనివాసరావు, మడక సత్య అన్వేష్‌లను, విద్యార్థినీ విద్యార్థులకు అభినందించడమైనది.




ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం అమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో గుడివాడ వాకర్స్ గౌరవ అధ్యక్షులు బాబు శ్రీకర్ మామిళ్ళపల్లి రమ్య రెడ్డి జె వి వి కుమారి పామర్తి లీలావతి తదితరులను సన్మానిస్తున్న దృశ్యం.. ఈ కార్యక్రమంలో 204 డిస్టిక్ గవర్నర్ సనక సుబ్బారావు, పెద్దలు దండమూడి సీతారామస్వామి, ప్రెసిడెంట్ డివీ సత్యనారాయణ సెక్రటరీ లక్ష్మీనారాయణ రెడ్డి, ట్రెజరర్ చలవాది మోహన్ రావు, సెక్రెటరీ గంగాధర్, ఎలక్ట్ గవర్నర్ ఎం సి హెచ్ నారాయణరెడ్డి, జిల్లా పిఆర్ఓ వీరశేఖర్, గంటా చంద్రశేఖర్, సామి రామ్మోహన్, పామర్తి కేశవరావు, సిహెచ్ మల్లిక్ కస్సెట్టి శ్రీనివాస్ కస్సెట్టి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

-గుడివాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :

# అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి: ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** భావి భారత సుందర నిర్మాణమే ధ్యేయంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అంగన్వాడీ కేంద్రాలలో దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. రమణయ్యపేట కమ్యూనిటీ హాలులో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల వారోత్సవాలలో భాగంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా బలవర్ధకమైన పౌష్టికాహారం అందించడం ద్వారా శిశు మరణాలు తగ్గాయన్నారు.తల్లుల పోషణ స్థాయి మెరుగు పడటంతో తక్కువ బరువుతో పుట్టే పిల్లల సంఖ్య కూడా బాగా తగ్గిందన్నారు. సమావేశం అనంతరం అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకుని జరిగిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.సిడిపిఓ సిహెచ్ లక్ష్మి,ఎంపీడీవో పసుపులేటి సతీష్ ,మండల పరిషత్ అధ్యక్షురాలు నందిపాటి అనంతలక్ష్మి త్రిమూర్తులు, బిజెపి నాయకులు రంబాల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్ వెంకట్రావు బాలికలనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పుల్లా శ్రీరాములు, తాటికాయల వీరబాబు, కేపీవి బాలాజీ, రాయుడు అనిల్ ,సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో బాలికలు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విజయవాడ శ్రీ కనకదుర్గా ఆలయానికి దివ్యాభరణాలను అందజేసిన కీర్తిలాల్స్



**విజయవాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** భారతదేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక వజ్రాలు మరియు బంగారు ఆభరణాల బ్రాండ్లలో ఒకటైన కీర్తిలాల్స్ వజ్రాలతో రూపొందించిన ఆభరణాలను శ్రీ కనకదుర్గా దేవికి సమర్పించింది. ఈ సందర్భంగా కీర్తిలాల్స్ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ మాట్లాడుతూ తిరుమాంగల్యం, చెవిపోగులు, బుల్లాకు, ముక్కుపుడక, పొట్టు, చంద్రచక్రం మరియు సూర్యచక్రాలతో కూడిన ఈ దివ్యాభరణాలను కీర్తిలాల్స్ యొక్క అత్యాధునిక తయారీ కేంద్రంలో నైపుణ్యంతో కూడిన హస్తకళాకారులు నిశితంగా రూపొందించి, అందజేసినట్టు చెప్పారు. అత్యాధునిక సాంకేతికత సాంప్రదాయ ఆభరణ తయారీ కళతో ఇది మిళితమవుతుందన్నారు. ప్రతి ఆభరణం పురాతన పద్ధతులు మరియు ఆధునిక ఆవిష్కరణలు సమన్వయంతో. దైవిక సౌందర్యం మరియు ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉట్టి పడేట్టుగా అద్భుత ఆభరణాలు రూపుదిద్దుకున్నాయన్నారు. అధిక నాణ్యత గల సహజ వజ్రాలు మరియు విలువైన రత్నాలతో అలంకరించబడిన ఈ ఆభరణాలు భక్తి, కళాత్మకత మరియు హస్తకళ శ్రేష్టత యొక్క సమపాళ్ల ప్రతిరూపంగా నిలుస్తున్నాయన్నారు. మాణిక్యాలు మరియు వజ్రాలతో అలంకరించబడిన సూర్యచక్రం బలం మరియు ప్రకాశాన్ని ప్రతిబింబిస్తుండగా, సహజ ముత్యాలతో రూపొందించబడిన చంద్రచక్రం నిర్మలమైన దైవత్వాన్ని సూచిస్తుందని, వజ్రాలతో నిండిన అన్ని పాక్షి మరియు చక్ర నమూనాలతో చెవిపోగులు శిల్పకళా చాతుర్యాన్ని, నాగ యొక్క స్వజనాత్మకతను ప్రతిఫలింపజేస్తాయన్నారు. పగడాలు, కెంపులు, పచ్చలు మరియు వజ్రాలతో అలంకరించిన తిరుమాంగల్యం భక్తి, ఐశ్వర్యం మరియు అదృష్టానికి ప్రతీకగా నిలుస్తుంది. అర్ధ చంద్రుని ఆకారాన్ని ప్రేరణగా తీసుకుని, మాణిక్యాలు మరియు వజ్రాలతో రూపొందించిన పొట్టు ప్రశాంతత మరియు దైవిక ప్రకాశాన్ని ప్రసరిస్తుంది. ఓం మరియు త్రిశూల రూపకల్పనతో ఉన్న ముక్కుపుడక ఆధ్యాత్మిక శక్తిని సూచిస్తుండగా, సొగసైన వేలాడే బిందువులతో తీర్చిదిద్దిన బుల్లాకు సంప్రదాయ బంగారు హస్తకళ యొక్క సున్నితమైన నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. "శ్రీ కనకదుర్గా దేవి కోసం ఆభరణాలను సృష్టించడం మరియు అలంకరించడం మాకు చాలా గౌరవంగా ఉందని, దీనికి తాము హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు భక్తిని వ్యక్తం చేస్తున్నామన్నారు. 1939లో స్థాపించబడిన కీర్తిలాల్ కాళిదాస్ జ్యువెలర్స్ ప్రైవేట్ లిమిటెడ్, విశ్వాసం, నాణ్యత మరియు శ్రేష్టతకు ప్రతీకగా దక్షిణ భారతదేశంలో ప్రత్యేక స్థానం సంపాదించిందని, ప్రస్తుతం దక్షిణ భారతదేశం అంతటా 15 ప్రత్యేక కీర్తిలాల్స్ షోరూమ్లు మరియు అమెరికా యునైటెడ్ స్టేట్స్ లోని న్యూజెర్సీలో ఒక అంతర్జాతీయ షోరూమ్ ద్వారా తన వారసత్వాన్ని కొనసాగిస్తోందన్నారు. సంస్థ యొక్క సమకాలీన బ్రాండ్ 'గ్లో బై కీర్తిలాల్స్' కూడా దక్షిణ భారతదేశంలో 8 ప్రత్యేక పోరూమలతో ఈ ఉనికిని విస్తరించింది, దీనితో కీర్తిలాల్స్ మొత్తం 24 షోరూమ్లు మైలురాయిని చేరుకుందని చెప్పారు.

# జియో డిటెక్ అసెట్ తో కచ్చితమైన మ్యాప్ లు

● స్టాండర్డ్ బెంచ్ మార్కులను(ఎస్ బి ఎం) సర్వే ఆఫ్ ఇండియా పరిరక్షించడం అభినందనీయం ● రాష్ట్రంలో పునరుద్ధరించిన తొలి ఎస్ బి ఎం గా ఎన్టీఆర్ కలెక్టరేట్లోని 1910 నాటి జియోడెటిక్ అసెట్ ● ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ



**విజయవాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** పటాల (మ్యాపుల) తయారీకి, సర్వేకు అత్యంత కీలకమైన స్టాండర్డ్ బెంచ్ మార్కులను సర్వే ఆఫ్ ఇండియా పరిరక్షించడం అభినందనీయమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. కలెక్టరేట్లోని 1910 నాటి స్టాండర్డ్ బెంచ్ మార్క్ పునరుద్ధరణ శిలాఫలకాన్ని సర్వే ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డైరెక్టర్ బీసీ పరిడా తో కలసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ... రాష్ట్రంలో స్టాండర్డ్ బెంచ్ మార్కులు(ఎస్ బి ఎం) 89, బెంచ్ మార్కులు (బి ఎం) వెయికి పైగా ఉన్నాయని, కలెక్టరేట్లోని 1910 నాటి స్టాండర్డ్ బెంచ్ మార్కును సర్వే ఆఫ్ ఇండియా మొట్టమొదటిగా పునరుద్ధరించిందని చెప్పారు. ఈ బెంచ్ మార్కుల సహాయంతో అత్యంత కచ్చితత్వంతో (పొజిషన్) స్థానాన్ని చెప్పవచ్చని అన్నారు. సర్వేకు, మ్యాపుల రూపకల్పనకు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి, శాస్త్ర పరిశోధనకు ఈ బెంచ్ మార్కులు దోహదం చేస్తాయని, విపత్తు నిర్వహణలో వీటి పాత్ర కీలకమని అన్నారు. మైదాన ప్రాంతాల్లోని బెంచ్ మార్కులే కాక ఎత్తయిన కొండలపై గల బెంచ్ మార్కులను కూడా సర్వే ఆఫ్ ఇండియా పరిరక్షిస్తుండడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్వే ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డైరెక్టర్ బీసీ పరిడ మాట్లాడుతూ.... జియోడెటిక్ రిజిస్టర్ ను రూపొందిస్తున్నామని, ఎన్టీఆర్ జిల్లాలోని బెంచ్ మార్కుల సమాచారంతో కూడిన ఈ రిజిస్టర్ ను త్వరలో జిల్లా యంత్రాంగానికి అందజేస్తామని చెప్పారు. సర్వేకు, మ్యాపులకు అత్యంత కీలకమైన ఈ బెంచ్ మార్కులు బ్రిటిష్ హయాంలో ఏర్పాటు చేశారని వీటిని పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. దీనికై మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎల్ ఓ వై.మోహన్ రావు, సర్వే ఇన్స్పెక్టర్ ఏ.జగన్మోహన్, సర్వే ఆఫ్ ఇండియా ఆఫీసర్లు సమీరుద్దీన్ ఖాన్, పి. నిత్యానందం పాల్గొన్నారు.

# స్వచ్ఛ రథాలకు పొడి చెత్త ఇచ్చి సరుకులు తీసుకోండి

## -ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.



**అవనిగడ్డ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** ప్రజలు స్వచ్ఛ రథాలను సద్వినియోగం చేసుకుని పొడి చెత్త ఇచ్చి బదులుగా నిత్యావసర సరుకులు తీసుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం అవనిగడ్డ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అవనిగడ్డ, నాగాయలంక, చల్లపల్లి గ్రామ పంచాయతీల కోసం ఎంపిక చేసిన స్వచ్ఛ రథాలను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొడి చెత్త డంపింగ్ యార్డుకు చేరకుండా రీ సైక్లింగ్ ప్రక్రియకు వెళ్ళటం ద్వారా పర్యావరణానికి మేలు చేయాలనే సత్సంకల్పంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీల ద్వారా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు తమ గృహాలు, దుకాణాల్లోని పొడి చెత్తను ఆరు బయట పారవేయకుండా స్వచ్ఛ రథాలకు అందించి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని నెరవేర్చాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఎంపీడీఓ మరియాదేవి, సర్పంచులు పైడిపాముల కృష్ణకుమారి, కైతేపల్లి అంకాలు, పంచాయతీ ఈఓలు తోట శ్రీనివాసరావు, పీవీ మాధవేంద్రరావు, పవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# 26 న మదనపల్లిలో శ్రీశ్రీ కళావేదిక 158 వ జాతీయ శతాధిక కవిసమ్మేళనం

## - రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి వెల్లడి



**అనంతపురము, అక్టోబరు 18 (వార్తాప్రభ) :** నిరంతర సాహితీ క్రతువులో భాగంగా అక్టోబర్ 26 వ తేది మదనపల్లిలో జాతీయ శతాధిక కవిసమ్మేళనం నిర్వహించనున్నట్లు శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు వెల్లడించారు. అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో "అన్నమయ్య సాహితీ ఉత్సవం" పేరిట ఘనంగా సాగుతుందని వివరించారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణంలో శ్రీరామ కమ్యూనిటీ హాల్లో అత్యంత వైభవంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. డిల్లీ, ఒడిస్సా , గుజరాత్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలతో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాలలోని 150 మంది పైగా కవులు హాజరుకానున్నట్లు చెప్పారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 158వ శ్రీశ్రీ కళావేదిక ఫెస్ట్ గా అన్నమయ్య కమిటీ ఆధ్వర్యంలో, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం నేతృత్వంలో వైభవంగా జరుగనుందన్నారు. కవితాగానం, సాహితీ సదస్సు , పుస్తకావిష్కరణ కార్యక్రమాలు వుంటాయన్నారు. తెలుగు భాష, సాహిత్యం, కళలు, తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా శ్రీశ్రీ కళావేదిక నిరంతర సాహితీ కార్యక్రమాల్లో భాగంగా ప్రతీనెలా ఒక్కో జిల్లాలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఏ విధమైన ఫీజు లేకుండా పాల్గొన్న కవులు, కళాకారులు అందరిని జ్ఞాపిక, శాలువా, పూలదండ , ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించనున్నమన్నారు. పాల్గొన్న వారందరికీ ఉచిత భోజన వసతి సౌకర్యం కలిపించనున్నట్లు గుత్తా హరి సర్వోత్తమ నాయుడు తెలిపారు.

# ఘనంగా శ్రీ ధన్వంతరి జయంతి వేడుకలు



**పెనుగంచిప్రోలు,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కొలిపాక బ్రహ్మం ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు గ్రామంలో శనివారం శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి దేవస్థానం ప్రాంగణంలో నాయి బ్రాహ్మణ కళ్యాణ కట్ట వద్ద నాయి బ్రాహ్మణ కులదైవం శ్రీ ధన్వంతరి జయంతి కార్యక్రమాన్ని నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కొలిపాక బ్రహ్మం ఆధ్వర్యంలో కేశఖండశాల నందు నాయి బ్రాహ్మణుల సంఘం మధ్య కేశఖండశాల వద్ద ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఏలూరు శ్రీనివాస రావు కొలిపాక రాము.ఏలూరు గోపి కొలిపాక కృష్ణ, కొల్లిపాక నాగేశ్వరరావు, ఏలూరు నాగబాబు, ఉప్పు లక్ష్మీనారాయణ, ఉప్పు.నరసింహారావు,ఆదిమూలం ఏడుకొండలు, కొలిపాక శ్రీనివాసరావు,ఏలూరు కృష్ణ, ఏలూరు చిన్ననాగ బాబు, మర్కపూడీ సాయి. కొలిపాక నాగబాబు . కొలిపాక.ప్రభాకర్ మునుగోటి నాగార్జున, కొమ్మూరు గోపి.మరియు కళ్యాణకట్ట నాయి బ్రాహ్మణ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలు జయప్రదం చేశారు..

# నైపుణ్యం పెంచుకుని రైతులకు మెరుగైన సేవలందించాలి..



**చల్లపల్లి/అవనిగడ్డ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :**ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది నైపుణ్యం పెంచుకుని రైతులకు మెరుగైన సేవలందించాలని తహశీల్దార్, ధాన్యం సేకరణ మండల కమిటీ ఛైర్మన్ డి.వనజాక్షి పేర్కొన్నారు.శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రం లో చల్లపల్లి, మోపిదేవి మండలాలకు చెందిన ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందికి ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది.చల్లపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి కె .మురళీకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా పౌరసరఫరాల శాఖ టెక్నికల్ అసిస్టెంట్స్ కె.అరుణ ,బారతి లు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మోపిదేవి తహశీల్దార్ ఎం.హరనాథ్ ,మండల వ్యవసాయ అధికారి కె.హెప్సిబా , పిఏసిఎస్ సిఇఓలు, రైస్ మిల్లు ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెనుగంచిప్రోలు లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం..



**పెనుగంచిప్రోలు, అక్టోబరు 18 (వార్తాప్రభ) :** స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా"స్వచ్ఛ మై న గాలీ, ఆరోగ్య మైన జీవనం " కార్యక్రమాన్ని పెనుగంచిప్రోలు గ్రామం లోని పోలీసు స్టేషన్ సెంటర్ లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల. పద్మ కుమారి, తహసీల్దార్ శాంతి లక్ష్మి, ఎం పి డి ఓ శ్రీను, ప్రభుత్వఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగరాణి, తదితరులు పాల్గొన్ని ప్రజా ఆరోగ్యానికిస్వచ్ఛ మైన గాలి ముఖ్య మని,అందుకోసం అందరూ పచ్చని చెట్లునాటలని వారు కోరారు...

# హనుమాన్ జంక్షన్ సిద్ధార్థ విద్యాలయలో దీపావళి సంబరాలు



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** స్థానిక హనుమాన్ జంక్షన్ లోని సిద్ధార్థ విద్యాలయ పాఠశాల యందు దీపావళి సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రైమరీ నుంచి హై స్కూల్ వరకు ప్రతి ఒక్క విద్యార్థి రంగవల్లులు తీర్చిదిద్దడంలో అత్యంత ఉత్సాహాన్ని చూపించారు. విద్యార్థినిలు అందంగా ముగ్గులు వేసి వాటి మీద దీపాలు వెలిగించి ఆనందించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ దీపావళి యొక్క ప్రాముఖ్యతను దీపాల యొక్క ఆవశ్యకతను టీచర్లు విద్యార్థులకు తెలియజేశారు ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాలయ సంస్థల అధినేత శ్రీ కోనేరు సురేష్ బాబు గారు తల్లిదండ్రులకు, విద్యార్థులకు. ఉపాధ్యాయులకు, అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ టపాకాయలు కాల్చే సందర్భంలో తీసుకోవలసినటువంటి జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన జడ్.పి.హెచ్ స్కూలు విద్యార్థి





**చింతల పాడు,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** ఈ నెల 17 న గుడివాడ, ఎన్.టి.అర్. స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ నందు ఉమ్మడి కృష్ణా జిల్లాలో వాలీబాల్ పోటీల విభాగంలో చింతపాడు హైస్కూల్ విద్యార్థి జయమంగళ నాగ మణికంఠ (9వ తరగతి విద్యార్థి) అత్యుత్తమ కనబరిచి త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో కృష్ణా జిల్లా జట్టుకు ఎంపికయాడు. విద్యార్థి నాగమణికంఠను పాఠశాల ప్రధానోపాధ్యాయిని బలే భార్యలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు, పేరెంట్ కమిటి చైర్పర్సన్ ముంగర రజనీ, పాఠశాల నూతన పి.డి.గా వచ్చి విద్యార్థులకు ఉత్తమ శిక్షణ అందించిన యమ్. నాగరాజును అభినందించారు. విద్యార్థులలో క్రీడాస్ఫూర్తిని తీసుకువచ్చిన వ్యాయామోపాధ్యాయుడిని గ్రామ సర్పంచ్ ప్రశంసించారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం లో వున్న యాగశాలకు గ్రానైట్ రాళ్లు విరాళం



**పెనుగంచిప్రోలు,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం లోని యాగశాల కు అవసరం అయిన 1400 అడుగులు గ్రానైట్ రాళ్లు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా ఖమ్మం నగరం, ఖానాపురం వాస్తవ్యులు నల్లమోతు శ్రీను,, మమతా దంపతులు కుటుంబ సమేతంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని దేవాలయం లోపల యాగశాల వద్దకు అవసరమైన 1400 అడుగుల గ్రానైట్ రాళ్లను విరాళముగా శనివారం ఇచ్చినారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులు ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బెజవాడ శ్రీనివాసరావు, ఆలయ ఇన్స్పెక్టర్ బద్దలు కృష్ణమోహన్, ఆలయ విశ్రాంతి ఉద్యోగి నల్లూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

# కాలుష్య నియంత్రణకు పాటుపడాలి -ఎంపీడీవో రవికాంత్



**తోట్లవల్లూరు, అక్టోబరు 18 (వార్తాప్రభ) :** ప్రపంచ భౌగోళిక పరంగా కాలుష్యంతో నిండిపోయి మానవజాతి మనుగడకు తీవ్ర ఆటంకం కలుగుతున్న సమయములో ప్రతి ఒక్కరూ కాలుష్య నియంత్రణకు తమ వంతు పాటుపడాలని నిర్వర్తించేదుకు ఎంపీడీవో కేఎస్ రవికాంత్ అన్నారు..వాహన కాలుష్యాన్ని నివారించేందుకు సైకిల్ ప్రయాణమే మేలంటూ మండల కేంద్రమైన తోట్లవల్లూరులో శనివారం ర్యాలీ జరిగింది. మోటార్ బైకులు కార్లు తదితర వాహనాల ద్వారా వచ్చే దుర్గంధ కాలుష్యం ద్వారా ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని రవికాంత్ అన్నారు. కాలుష్యాన్ని నివారించేందుకు, మనిషి ఆయువు ప్రమాణాన్ని పెంచేందుకు ఎవరికి వారే పర్యావరణ పరిరక్షణ కోసం ఆయిల్ ద్వారా నడిచే ద్విచక్ర వాహనాలు వాడటం తగ్గించి సైకిల్ వాడినట్లయితే ఆరోగ్యపరంగా శారీరక వ్యాయామంతో పాటు కాలుష్య నివారణకు దోహద పడుతుందని ఆయన అన్నారు.ప్రతి మనిషి స్వేచ్ఛ వాయువులు పీల్చుకోవాలంటే కాలుష్య నివారణ మార్గమని అందుకోసం వారి ఇంటి పరిసర ప్రాంతాలలో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటుకోవాలన్నారు. మానవాళికి ఆక్సిజన్ సముపార్జించుకుని భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం కల్పించేందుకు త్రికరణ శుద్ధిగా నియమాలు పాటించి మానవాళి మనుగడకు చేయూతనివ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ విస్తరణాధికారి కె.వెంకటేశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సచివాలయాల మహిళా పోలీసులు ఎం విజయలక్ష్మి, ఏ దుర్గ భవాని, సచివాలయాల సిబ్బంది, గ్రామస్తులు సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ పేద వర్గాల కు గొడ్డలి పెట్టు

## -బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మేరుగ నాగార్జున





**చీమకుర్తి, అక్టోబరు 18 (వార్తాప్రభ) :** చీమకుర్తి నగర పంచాయతీ లోని 20 వ వార్డు గరిక మిట్ట లో మెడికల్ కాలేజీ ల ప్రవేటీకరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ఘనంగా ప్రారంభించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను నాయకులు ఎండగట్టారు. జిల్లా పార్టీ అధ్యక్షులు, దర్శి శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గా వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అనుమతులు తీసుకువచ్చిన 17 వైద్యకళాశాలను కూటమి ప్రభుత్వం పేదవాడికి అందుబాటులో లేకుండా అక్రమంగా ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేసేందుకు ప్రయత్నిస్తోందని, పీపీపీ పేరుతో ప్రైవేటు పరం చేయాలనే ప్రయత్నం ను అడ్డుకునేందుకు వైయస్ జగన్ మోహన్ రెడ్డి కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టారని అన్నారు. జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ పేదవాడికి వైద్య విద్య దూరము కాకూడదనే దూరదృష్టితో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుట్టి 7 కాలేజీ లలో అడ్మిషన్లు జరిగాయని, అయితే వాటిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రైవేటీకరణ చేయటం దుర్మార్గమన్నారు. మాజీ మంత్రి, ఎస్ ఎన్ పాడు నియోజకవర్గ ఇంచార్జి మేరుగు నాగార్జున మాట్లాడుతూ వైద్యవిద్య ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని, ఫీజులు భరించలేనంతగా పెరుగుతాయని, ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులో లేకుండా పోతుందన్నారు. పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఉచిత సూపర్ స్పెషాలిటి సేవలు దూరమవుతాయని,ప్రజారోగ్య వ్యవస్థ క్షీణిస్తుందని మండిపడ్డారు.జిల్లా పార్టీ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు సర్కార్ దుర్మార్గపు చర్యలను ప్రజలు అడ్డుకోవాల్సిన అవసరం ఉన్నందున నియోజకవర్గం నకు అరవై వేలు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ పూర్తి చేసి నవంబర్ 26 న రాష్ట్ర గవర్నర్ కు అందించనున్నట్లు తెలిపారు.వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకులు బొట్లా రామారావు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం అవినీతి లో కూరుకు పోయిందని, రాజకీయాన్ని వ్యాపారంగా మార్చారని, ప్రతి నియోజకవర్గం లో కౌంటర్లు తెరిచి దండుకొంటున్నారని వీళ్ళు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని దుమ్మెత్తి పోశారు. సభ అనంతరం ప్రజల నుండి సంతకాల సేకరణ జరిపారు. ఈ రచ్చబండ కార్యక్రమం లో చీమకుర్తి మండల పార్టీ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ యద్దనపూడి శ్రీను, జడ్పీటీసీ వేమా శ్రీను, క్రిష్టిపాటి శేఖరరెడ్డి, మాజీ జడ్పీటీసీ గోగినేని వెంకటేశ్వర్లు, సూర్య చంద్రరావు, గంగయ్య, గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి, పల్లా రాజీవ్, గంగిరెడ్డి ఓబుల్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ గంగిరెడ్డి ఇందిర, గోపవరపు చంద్ర, వైస్ చైర్మన్ ఎన్ మాణిక్యం, సోమా శేషాద్రి, జి సుందర రామిరెడ్డి, మారం శ్రీనివాసరెడ్డి, బెల్లం వెంకట్రావు, మారం వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188